


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510








Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 331 | పేజీలు - 08 | వెల - 05/- | శనివారం 28-11-2026


## రూ.36 వేల కోట్ల పారిశ్రామిక పెట్టుబడులకు ఆమోదం

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ముగిసిన ఏపీ కేబినెట్ వర్చువల్ భేటీ

- రాష్ట్రంలో సుమారు రూ.36 వేల కోట్ల పారిశ్రామిక పెట్టుబడులకు ఆమోదం
- అమరావతి సమీకృత సచివాలయం నిర్మాణ వ్యయం రూ.6,641 కోట్లకు పెంపు
- కడప జిల్లా మైలవరంలో సోలార్ ప్రాజెక్టు కోసం 1,127 ఎకరాల కేటాయింపు
- అనంతపురం, రైల్వేకోడూరు ప్రాంతాల్లో వేలాది ఎకరాల భూ సమస్యల పరిష్కారం

అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం ముగిసింది. వర్చువల్ విధానంలో జరిగిన ఈ క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. దాదాపు మూడు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ భేటీలో రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి, రాజధాని అమరావతి పనులు, విద్యుత్ రంగాభివృద్ధి, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సంబంధించి దాదాపు 30 అంశాలపై విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేబినెట్ నిర్ణయాలు ఉన్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

**కేబినెట్ ఆమోదించిన నిర్ణయాల పూర్తి వివరాలు:**

**పారిశ్రామిక రంగం-పెట్టుబడులు:**

**ఏపీ ఎంఎస్ఎంఈ రైట్ టు బిజినెస్ బిల్లు-2026: పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే జాప్యాన్ని నివారించేందుకు నూతన బిల్లుకు ఆమోదం.**

**రూ.36 వేల కోట్ల పెట్టుబడులు: సీఐఐ భాగస్వామ్య సదస్సుల ద్వారా వచ్చిన 6 దిగ్గజ కంపెనీల ప్రతిపాదనలకు పచ్చజెండా. దీని ద్వారా వేలాది మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.**

**కియా రెండో ప్లాంట్:** శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ వద్ద రూ. 19,000 కోట్ల పెట్టుబడితో కియా రెండో ఆటోమొబైల్ తయారీ కేంద్రం ఏర్పాటుకు అనుమతి.

అదానీ టైటానియం కాంప్లెక్స్: శ్రీకాకుళం జిల్లాలో రూ. 13,667 కోట్ల వ్యయంతో అదానీ ఇంటిగ్రేటెడ్ టైటానియం కాంప్లెక్స్ స్థాపనకు ఆమోదం.

సెయింట్-గోబైన్ ఫ్లోట్ గ్లాస్: అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో రూ. 1,800 కోట్లతో ఫ్లోట్ గ్లాస్




తయారీ యూనిట్ ఏర్పాటుకు కేబినెట్ క్లియరెన్స్.అమరావతి రాజధాని పనులు ప్రధాన భవనాల నిర్మాణం: అమరావతిలో హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయ నిర్మాణ పనులకు సంబంధించి నిధుల కేటాయింపు.

మిగతా 2లో



## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో పాదయాత్ర

మూడో రోజు యాత్రలో పాల్గొన్న అగ్రనటుడు నాగార్జున

డ్రగ్స్ రహిత భారత్ కోసం ప్రతిజ్ఞ చేయించిన నాగార్జున

యాత్రకు మద్దతు తెలిపిన పలువురు సినీ ప్రముఖులు

మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హైదరాబాద్‌లో చేపట్టిన పాదయాత్రకు సినీ ప్రముఖుల నుంచి విశేష మద్దతు లభిస్తోంది. 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త్ భారత్' పేరుతో మూడు రోజులుగా జరుగుతున్న ఈ యాత్ర చివరి రోజైన శుక్రవారం, ప్రముఖ నటుడు నాగార్జున అక్కినేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం ఆయన ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

అంబర్‌పేట్‌లో ప్రారంభమైన ఈ పాదయాత్ర ముగింపు రోజున అమీర్‌పేట వద్ద నాగార్జున జత కలిశారు. ఆయనతో పాటు నటుడు సాయికుమార్, దర్శకుడు బోయపాటి శ్రీను, హాస్యనటుడు శివారెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిగతాది 2లో

## 2,721 టీచర్ పోస్టుల భర్తీ

- దరఖాస్తుల స్వీకరణకు నవంబర్ 30 చివరి తేదీ
- డిసెంబర్ 20 నుంచి జనవరి 13 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు
- డిసెంబర్ 14 నుంచి అందుబాటులోకి రానున్న హాల్ టికెట్లు
- పరీక్ష విధానంపై అవగాహనకు డిసెంబర్ 5 నుంచి మాక్ టెస్ట్ సౌకర్యం

ఏపీలో ఉపాధ్యాయ ఉద్యోగం ఆశిస్తున్న అభ్యర్థులకు ముఖ్య గమనిక. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ-2026 నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకునేందుకు గడువు సమీపిస్తోంది. మొత్తం 2,721 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన ఈ ప్రక్రియలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు నవంబర్ 30 చివరి తేదీ. గడువు దగ్గర పడుతుండటంతో అభ్యర్థులు




2

### కేసీఆర్ వార్నింగ్ ఇవ్వడంతోనే జగన్ పనులు ఆపేశారు



2

రాయలసీమ ఎత్తిపోతల పథకంపై జగన్ చేసిన వ్యాఖ్యలకు కాల్వ శ్రీనివాసులు కౌంటర్

జగన్ కు వార్నింగ్ గురించి గతంలో హరీశ్ రావు చెప్పారన్న టీడీపీ ఎమ్మెల్యే

ప్రాజెక్టుపై స్టే వచ్చినా అప్పీల్ చేయకుండా జగన్ తాత్సారం చేశారని విమర్శ

రాయలసీమ ఎత్తిపోతల పథకానికి సంబంధించి మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ చేసిన పోస్టుకు టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కౌంటర్ ఇచ్చారు. రాయలసీమ అభివృద్ధిని, ఇక్కడి ప్రాజెక్టులను అడ్డుకుంది ముమ్మాటికీ జగనేనంటూ ఆయన మండిపడ్డారు. అనంతపురంలో కాల్వ శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ

## చర్చల్లో కీలక ముందడుగు పడింది!

ఇరుదేశాల దీర్ఘకాల సమస్యలు పరిష్కార దిశగా అడుగులు

2026 సమ్మిట్‌లో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ప్రకటన

ఈయూతో ఒప్పందం కూడా వచ్చే ఏడాది నుంచే అమలు

అమెరికా ప్రతిపాదించిన 25 శాతం సుంకాల వేళ కీలక ప్రకటన



2

భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తుది దశకు చేరుకుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు.



2

### కిషన్‌రెడ్డి కార్యక్రమాన్ని అభినందించిన చిరంజీవి

హైదరాబాద్‌లో డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమానికి హాజరైన మెగాస్టార్ చిరంజీవి

యువత వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్యాల వైపు సాగాలని పిలుపు

కెరీర్ తొలినాళ్లలో పాండీ బజార్ అనుభవాన్ని పంచుకున్న చిరు

హైదరాబాద్ నగరంలో మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టేందుకు మెగాస్టార్ చిరంజీవి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ రహిత భారత్ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' ముగింపు సదస్సులో పాల్గొన్న చిరంజీవి, యువతను చైతన్యపరుస్తూ స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి తన జీవితంలో 48 ఏళ్ల క్రితం జరిగిన ఒక ముఖ్యమైన సంఘటనను గుర్తుచేసుకున్నారు. 22 ఏళ్ల వయసులో ప్రసాద్‌గా ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో నటన నేర్చుకుంటున్న సమయంలో, చెన్నై పాండీ బజార్‌లో

## అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు

జనాభా లెక్కల వివాదాలకు తావు లేకుండా పరిష్కారం చూపే యత్నం

రాష్ట్రాల ప్రస్తుత ప్రాతినిధ్య నిష్పత్తి యథాతథంగా కొనసాగే అవకాశం

మహిళా రిజర్వేషన్లను వేగంగా అమలు చేసేందుకే మార్గం



2

### డీలిమిటేషన్ బిల్లుకు డిసెంబర్‌లోగా ఆమోదం రావాలి

- ఉత్తరాది ప్రజలు జనాభా ఆధారంగా సీట్లు పెంచాలని ఆందోళన చేస్తే పరిస్థితి ఏమిటన్న లక్ష్మణ్
- జీడీపీ ఆధారంగా సీట్ల పెంపు ఉండాలన్న రేవంత్ రెడ్డి ప్రతిపాదనపై అభ్యంతరం
- సీట్లు పెరిగితే చట్టసభల్లో ఎస్సీ, ఎస్టీల గొంతు మరింత పెరుగుతుందని వ్యాఖ్య

డీలిమిటేషన్ అంశంపై బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ... రాబోయే డీలిమిటేషన్‌కు సంబంధించి పార్లమెంట్‌లో డిసెంబర్ నాటికి బిల్లు ఆమోదం పొందకపోతే, ఆ తర్వాత సీట్ల పెంపు ప్రక్రియను జనాభాకు అనుగుణంగానే చేపట్టాల్సి వస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉత్తరాది ప్రజలు తమ జనాభా నిష్పత్తి ప్రకారమే డీలిమిటేషన్ చేయాలని



2

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలు ఏకాభిప్రాయంతో సహకరించాలని విజ్ఞప్తి

- దక్షిణాది రాష్ట్రాల సీట్ల శాతం తగ్గకుండా 50 శాతం సీట్ల పెంపు ప్రతిపాదన
- మహిళా రిజర్వేషన్ల బిల్లు అమలుకు ఇదే సరైన సమయమన్న ఏపీ సీఎం
- జనాభా నియంత్రణ పాటించినందుకు దక్షిణాదికి అన్యాయం జరగకూడదని స్పష్టీకరణ

నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియలో జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగకూడదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్యను అన్ని రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం పెంచడమే దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు, దేశ సమగ్రతకు సరైన పరిష్కారమని ఆయన పేర్కొన్నారు. జనాభా నియంత్రణ చర్యల వల్ల దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయన్న ఆందోళన చాలా కాలంగా ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేశామని, దానివల్ల ప్రస్తుతం సంతానోత్పత్తి రేటు

మిగతాది 2లో

# మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్యను అన్ని రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం పెంచడమే దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు, దేశ సమగ్రతకు సరైన పరిష్కారమని ఆయన పేర్కొన్నారు.

జనాభా నియంత్రణ చర్యల వల్ల దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయన్న ఆందోళన చాలా కాలంగా ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేశామని, దానివల్ల ప్రస్తుతం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) తగ్గిపోయిందని తెలిపారు. 1971 జనాభా ప్రాతిపదికన గతంలో సీట్ల సంఖ్యను స్తంభింపజేశారని, ఇప్పుడు కొత్తగా జనాభా ఆధారంగా మాత్రమే డీలిమిటేషన్ చేపడితే దక్షిణాది రాష్ట్రాల గళం తగ్గే ప్రమాదం ఉందని చెప్పారు. దీనికి పరిష్కారంగా ప్రతి రాష్ట్రంలో ప్రస్తుత సీట్ల సంఖ్య 50 శాతం పెంచితే, దక్షిణాది ప్రాతినిధ్యం అదే నిష్పత్తిలో కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈ విధానం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో సీట్ల సంఖ్య 25 నుంచి 38కి, తమిళనాడులో 39 నుంచి 59కి, కర్ణాటకలో 28 నుంచి 42కి, తెలంగాణలో 17 నుంచి 26కి, కేరళలో 20 నుంచి 30కి పెరిగే అవకాశం ఉంటుందని, తద్వారా మొత్తం దక్షిణాది సీట్ల సంఖ్య 129 నుంచి 195కి చేరి ప్రస్తుత 23.76 శాతం నిష్పత్తి యథాతథంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

అలాగే మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న 33 శాతం మహిళా రిజర్వేషన్ల అమలు దిశగా అడుగులు పడటం స్వాగతించదగ్గ పరిణామమని చంద్రబాబు అన్నారు. 1996లో హెచ్.డి. దేవెగౌడ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా తాను ఈ బిల్లు ప్రవేశపెట్టే ప్రక్రియను ప్రత్యక్షంగా చూశానని, ఆ తర్వాత వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ పలు ప్రయత్నాలు జరిగాయని గుర్తుచేశారు. విద్య, ఐటీ, శాస్త్ర సాంకేతిక తదితర రంగాల్లో మహిళలు అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారని, చట్టసభల్లోనూ వారికి తగిన ప్రాధాన్యం దక్కాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా పాలనలో మంచి ఫలితాలు వచ్చాయని వివరించారు. మొత్తం సీట్ల సంఖ్య 50 శాతం పెంచి, అందులో మహిళలకు 33 శాతం కేటాయించడం ద్వారా అటు పురుష ప్రజాప్రతినిధులకు ఇబ్బంది కలగకుండా, ఇటు మహిళలకు న్యాయం జరిగే సమతూకం సాధ్యమవుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇది దేశ ప్రయోజనాలకు సంబంధించిన చారిత్రక పరిణామమని, ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీలన్నీ ఏకాభిప్రాయానికి వచ్చి మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో గందరగోళం సృష్టించి బిల్లులను అడ్డుకోవడం సరికాదని, ప్రతి ఒక్కరూ విజ్ఞతతో వ్యవహరించి దేశ పురోగతికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రూ.36 వేల కోట్ల పారిశ్రామిక పెట్టుబడులకు ఆమోదం

అమరావతి రాజధాని పనులు

ప్రధాన భవనాల నిర్మాణం: అమరావతిలో హైకోర్టు,



అసెంబ్లీ, సచివాలయ నిర్మాణ పనులకు సంబంధించి నిధుల కేటాయింపు.

సచివాలయ వ్యయం పెంపు: సమీకృత సచివాలయం, విభాగాధిపతుల (ఎశీణ) కార్యాలయాల నిర్మాణ వ్యయాన్ని రూ.4,688 కోట్ల నుంచి రూ.6,641 కోట్లకు సవరిస్తూ నిర్ణయం.

గ్రామాల అభివృద్ధి: రాజధాని పరిధిలోని స్థానిక గ్రామాల మౌలిక వసతుల పనుల కోసం రూ.1,215 కోట్లు మంజూరు.

అమరావతి సంగమం: శాఖమూరు వద్ద పర్యాటక, సాంస్కృతిక కేంద్రంగా 'అమరావతి సంగమం' నిర్మాణానికి రూ.626 కోట్లు ఖరారు.

గ్రీన్ వర్క్స్: రాజధాని పరిధిలో గ్రీన్ వర్క్స్ ప్యాకేజీ-2 పనుల కోసం రూ.180.68 కోట్లకు పరిపాలనా అనుమతులు.

విద్యుత్, పునరుత్పాదక ఇంధనం

ఏపీజెన్‌కో - కోల్ ఇండియా జేవీ: రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చేందుకు కోల్ ఇండియాతో కలిసి ఏపీజెన్‌కో సంయుక్త భాగస్వామ్యం (జీఎ) ఏర్పాటుకు అనుమతి. మైలవరం సోలార్ ప్లాంట్: వైఎస్సార్ కడప జిల్లా మైలవరంలో 1,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు కోసం 1,127 ఎకరాల భూమి కేటాయింపు.

పవన విద్యుత్ ప్రాజెక్టు: నంద్యాల జిల్లాలో 210 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టు బదిలీ ప్రక్రియకు కేబినెట్ ఆమోదం.

బయోగ్యాస్ ప్లాంట్: ప్రకాశం జిల్లాలో రోజుకు 12 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్ణయం.

రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారం

నిషేధిత జాబితా నుంచి భూముల తొలగింపు: అనంతపురం జిల్లాలో 9,917 ఎకరాలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దీనివల్ల 4,352 మంది రైతులకు (పట్టాదారులకు) ఊరట లభించింది. వెట్‌ల్యాండ్ రికార్డుల సవరణ: రైల్వేకోడూరు పరిధిలోని 10,192 ఎకరాల భూములకు సంబంధించిన వెట్‌ల్యాండ్ రికార్డుల తప్పులను సరిదిద్దేందుకు అనుమతి.

హక్కులపై స్పష్టత: భూ వివాదాలను పరిష్కరించే సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ, అసైన్డ్, వివాదాస్పద భూములపై ఎవరికీ కొత్తగా ఎలాంటి హక్కులు కల్పించకూడదని కేబినెట్ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది.

రాష్ట్రానికి భారీ పరిశ్రమలను రప్పించడంతో పాటు, రాజధాని పనులను పరుగులు పెట్టించేలా, సామాన్యుల భూ సమస్యలను పారదర్శకంగా పరిష్కరించేలా మంత్రివర్గం సమగ్రమైన కార్యాచరణను ఖరారు చేసింది.

# 2,721 టీచర్ పోస్టుల భర్తీ

గడువు దగ్గర పడుతుండటంతో అభ్యర్థులు ఆలస్యం చేయకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రత్యేక విద్యా విభాగాలు, వివిధ సొసైటీలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో జనరల్ పాఠశాలల విభాగంలో అత్యధికంగా 2,111 (ఘూూ, ూ+ు) పోస్టులు ఉన్నాయి. ప్రత్యేక విద్య (స్పెషల్ ఎడ్యుకేషన్) విభాగంలో 350 (ఘూూ, ూ+ు) పోస్టులు, వివిధ సొసైటీలు, ఇతర యాజమాన్యాల పరిధిలో ప్రిన్సిపాల్, పీజీటీ, టీజీటీ, పీడీ, పీఈటీ వంటి 260 పోస్టులను ఈ డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నారు.

**డిసెంబర్ 20 నుంచి పరీక్షలు ప్రారంభం**

డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు డిసెంబర్ 20 నుంచి జనవరి 13 మధ్య కంప్యూటర్ ఆధారిత పరీక్షలు (సీబీటీ) నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పరీక్షల షెడ్యూల్, షిఫ్టుల వివరాలను అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. పరీక్ష విధానంపై అభ్యర్థులకు అవగాహన కల్పించేందుకు డిసెంబర్ 5 నుంచి ఆన్‌లైన్ మాక్ టెస్ట్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇక, పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను డిసెంబర్ 14 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

**పరీక్షల అనంతరం కీ, ఫలితాల ప్రక్రియ**

పరీక్షలు ముగిసిన రెండు రోజుల తర్వాత ప్రాథమిక కీని విడుదల చేస్తారు. దీనిపై అభ్యంతరాలు స్వీకరించేందుకు వారం రోజుల సమయం ఇస్తారు. వచ్చిన అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలించిన తర్వాత, మరో వారం రోజుల్లో తుది కీని విడుదల చేసి, దాని ఆధారంగా ఫలితాలను ప్రకటిస్తారు. పరీక్షలకు సమయం తక్కువగా ఉన్నందున అభ్యర్థులు తమ సిలబస్‌పై పూర్తి పట్టు సాధించి, ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలని నిపుణులు సూచిస్తున్నారు. దరఖాస్తు సమయంలో విద్యార్హతలు, ఇతర వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని, చివరి నిమిషంలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందే అప్లై చేసుకోవడం మంచిదని వారు చెబుతున్నారు.

## మంచం గుర్తుకు ఓటు వేయండి గ్రామ అభివృద్ధి చేస్తా

**గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కరిస్తా**
**ప్రతి అడుగులో ప్రతి కార్యకర్తకి అండగా ఉంటా.....,**
**సర్పంచ్ అభ్యర్థి సారాయి ఈరన్న.....,**

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో కనకవీడు గ్రామానికి వైఎస్ఆర్సిపి బలపర్చిన సర్పంచ్ గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా ఒక్కసారి గెలిపించాలని గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు,సంక్షేమానికి కృషి చేస్తానని ఒక్కసారి మంచం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఈ





కార్యక్రమంలో గ్రామ వైయస్సార్ పార్టీ నాయకులు, రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి కే.,ఆర్ లక్ష్మీకాంత్ రెడ్డి , భాస్కర్ రెడ్డి శివన్న పెద్ద ఈరన్న, మత్తయ్య, వెంకన్న, వెంకట్రాముడు ,చంద్రబాబు నాయుడు, అడవి రాముడు , విజయ్, వీరేష్ ,బాలకృష్ణ, మోష నాగరాజు, స్వామిదాసు, సుందరాజు, బడెప్ప, ఎర్రన్న ఉసేని ఆనందు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభ్యర్థి సారాయి ఈరన్న వైసిపి రాష్ట్ర మేధావులు ఫోరమ్ కార్యదర్శి కె ఆర్ లక్ష్మికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ మంచం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో

## చర్చల్లో కీలక ముందడుగు పడింది

విధానంలో నిర్వహించిన 'ఇండియా డెట్ క్యాపిటల్ మార్కెట్ సమ్మిట్ 2026' సదస్సులో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం అతి త్వరలోనే ఒక కొలిక్కి రానుందని గోయల్ స్పష్టం చేశారు. చర్చల్లో కీలకమైన ముందడుగు పడిందని తెలిపారు. ఇరు దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా ఒప్పందం సిద్ధమవుతోందని వివరించారు. భారత ఆర్థిక ప్రగతిని గోయల్ కొనియాడారు. జీఎస్టీ వ్యవస్థను సులభతరం చేస్తూనే పన్ను రేట్లను అందుబాటులో ఉంచామని గుర్తుచేశారు. ఇటీవల జీఎస్టీ వసూళ్లు ఆల్‌టైమ్ రికార్డును నమోదు చేశాయని చెప్పారు. ఒకే నెలలో ఎగుమతులు 90 బిలియన్ డాలర్లకు చేరడం దేశ చరిత్రలోనే ఓ మైలురాయి అని పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌తో కూడా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ముగింపునకు వచ్చాయని తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి యూరోపియన్ యూనియన్ ఒప్పందం ఖరారవుతుందని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి లేదా ఏప్రిల్ నాటికి అది అమల్లోకి వచ్చే అవకాశముందని అంచనా వేశారు. ఈ ఒప్పందాల ద్వారా భారతీయ ఎగుమతిదారులకు అంతర్జాతీయ మార్కెట్లలో భారీ అవకాశాలు దక్కుతాయని ధీమా వ్యక్తం చేశారు. భారత వస్తువులపై 25 శాతం వరకు సుంకాలు విధించాలని అమెరికా వాణిజ్య విభాగం ఇటీవల ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదిరితే ఆ సుంకాలను 17 శాతానికి తగ్గించే అవకాశం ఉందని అమెరికా సంకేతాలిచ్చింది. భారత్ తయారీ రంగంలో మితిమీరిన సామర్థ్యం ఉందన్న ఆరోపణలను కేంద్రం ఇప్పటికే తోసిపుచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని తొలి ఏడు నెలల్లో అమెరికాకు భారత ఎగుమతులు 59.52 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఇప్పటికీ అమెరికానే భారత్‌కు అతిపెద్ద ఎగుమతి మార్కెట్‌గా కొనసాగుతోంది.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం ఆయన ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అంబర్‌పేట్‌లో ప్రారంభమైన ఈ పాదయాత్ర ముగింపు రోజున అమీర్‌పేట వద్ద నాగార్జున జత కలిశారు. ఆయనతో పాటు నటుడు సాయికుమార్, దర్శకుడు బోయపాటి శ్రీను, హాస్యనటుడు శివారెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పించిన 'నషా ముక్త్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా ఈ యాత్ర జరగడం అభినందనీయమన్నారు. ఈ బృహత్ కార్యక్రమంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. "వ్యక్తిగతంగా నేను డ్రగ్స్‌కు దూరంగా ఉండటమే కాకుండా, నా కుటుంబాన్ని, స్నేహితులను, చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా డ్రగ్స్ బారిన పడకుండా కాపాడేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తాను" అని నాగార్జున ప్రతిజ్ఞ చేయించారు. నటుడు సాయికుమార్ 'నషా ముక్త్ భారత్ - మేం చేసి తీరుతాం' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఢిల్లీలో అత్యవసర కేబినెట్ సమావేశం ఉన్నప్పటికీ, పాదయాత్రను కొనసాగించాలని ప్రధానమంత్రి తనకు సూచించారని తెలిపారు. ప్రజల నుంచి యాత్రకు అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. జూబ్లీహిల్స్‌లో జరిగే ముగింపు కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు శ్రీశ్రీ రవిశంకర్ హాజరవుతారని వెల్లడించారు. 'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటికే బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ వంటి ప్రముఖులు కూడా పాల్గొని తమ మద్దతు తెలిపారు. యువతను మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి రక్షించడానికి సామూహిక బాధ్యతతో పనిచేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## డీలిమిటేషన్ బిల్లుకు డిసెంబర్‌లోగా ఆమోదం రావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత సీట్ల పెంపు ప్రక్రియను జనాభాకు అనుగుణంగానే చేపట్టాల్సి వస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉత్తరాది ప్రజలు తమ జనాభా నిష్పత్తి ప్రకారమే డీలిమిటేషన్ చేయాలని ఆందోళనలు ప్రారంభిస్తే పరిస్థితి ఏంటని లక్ష్మణ్ ప్రశ్నించారు. ప్రస్తుతం కొందరు దక్షిణాది, ఉత్తరాది అంటూ ప్రాంతీయ విభేదాలు, తారతమ్యాలు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఒక్కో రాష్ట్రానికి ఒకే ఎంపీ ఉన్న పరిస్థితులను కూడా గమనించాలని సూచించారు. జీడీపీని ప్రాతిపదికగా తీసుకుని ఎంపీ సీట్లను పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రతిపాదనను లక్ష్మణ్ ప్రశ్నించారు. జీడీపీ అనేది ప్రతి ఏటా మారుతూ ఉంటుందని, అలాంటప్పుడు ఎంపీ సీట్లను కూడా ప్రతి సంవత్సరం పెంచడం లేదా తగ్గించడం సాధ్యమేనా అని నిలదీశారు. సాధారణంగా డీలిమిటేషన్ ప్రక్రియ ప్రతి పదేళ్లకు ఒకసారి జరుగుతుందని గుర్తుచేశారు. నియోజకవర్గాల సంఖ్య పెరిగితే చట్టసభల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కూడా ప్రాతినిధ్యం, రిజర్వ్‌డ్ స్థానాలు పెరుగుతాయని... తద్వారా ఆయా వర్గాల గొంతు మరింత బలంగా వినిపిస్తుందని లక్ష్మణ్ వివరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో అడ్డుకున్న కాంగ్రెస్, వామపక్షాలు, మమతా బెనర్జీలకు ప్రజలు ఎన్నికల్లో తగిన సమాధానం చెప్పారని ఆయన వ్యాఖ్యానించారు.

## కేసీఆర్ వార్నింగ్ ఇవ్వడంతోనే జగన్ పనులు ఆపేశారు

అధినేత జగన్ చేసిన పోస్టుకు టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కౌంటర్ ఇచ్చారు. రాయలసీమ అభివృద్ధిని, ఇక్కడి ప్రాజెక్టులను అడ్డుకుంది ముమ్మాటికీ జగనేనంటూ ఆయన మండిపడ్డారు. అనంతపురంలో కాల్వ శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. జగన్ హయాంలోనే రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు నిలిచిపోయాయని కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు. తన రాజకీయ పెద్దన్నగా భావించిన కేసీఆర్ వార్నింగ్ ఇవ్వడంతోనే జగన్ ఈ ప్రాజెక్టు పనులను నిలిపివేశారని ఆరోపించారు. ఈ విషయాన్ని తాము స్వయంగా చెప్పడం లేదని, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు స్వయంగా వెల్లడించారని తెలిపారు. అంతేకాకుండా, ఈ పథకంపై కోర్టు స్టే వచ్చిన తర్వాత జగన్ దాదాపు మూడేళ్లన్నర పాటు అధికారంలో ఉన్నప్పటికీ, ఎందుకు కనీసం అప్పీల్ కూడా చేయలేదని కాల్వ నిలదీశారు. అంతకుముందు, రాయలసీమ ఎత్తిపోతల పథకంపై జగన్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. ఇది కొత్త ప్రాజెక్టు కాదని, శ్రీశైలంలో నీటిమట్టం 854 అడుగుల కంటే తగ్గినప్పుడు సీమకు కేటాయించిన నీటిని సమర్థంగా వాడుకునే ఒక ఇన్సూరెన్స్ లాంటి పథకమని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ కారణాలతో ప్రాజెక్టును నిలిపివేసిందని జగన్ ఆరోపించగా, అసలు ప్రాజెక్టును ఆపేసి రాయలసీమకు ద్రోహం చేసింది జగనేనని కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

## అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియపై కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసే దిశగా సాగుతోంది. జనాభా లెక్కల (సెన్సస్)తో సంబంధం లేకుండానే ఈ ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలను ఏకరీతిగా 50 శాతం మేర పెంచాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సరికొత్త ప్రతిపాదనపై కేంద్ర మంత్రివర్గ భేటీలో చర్చించి అధికారికంగా ఆమోదం తెలిపే అవకాశముంది. సాధారణంగా డీలిమిటేషన్ చేపట్టాలంటే తాజా జనాభా లెక్కలే ప్రామాణికం. కానీ కొత్త సెన్సస్ పూర్తయ్యే వరకు వేచిచూడకూడదని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే జనాభా లెక్కలతో ఉన్న ముడిని పూర్తిగా తొలగించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ప్రస్తుతం ఏ రాష్ట్రంలో ఎన్ని సీట్లు ఉన్నాయో వాటిపై నేరుగా 50 శాతం అదనపు స్థానాలను కేటాయిస్తారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రాల మధ్య ఎలాంటి రాజకీయ వివాదాలు రావు. జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే వాదన ఉంది. జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు ప్రాతినిధ్యం కోల్పోతాయని ఆందోళనలు ఉన్నాయి. ఇప్పుడు సెన్సస్‌తో సంబంధం లేకుండా అందరికీ సమానంగా 50 శాతం పెంచితే ఆ భయాలు తొలగిపోతాయి. ప్రస్తుతం ఉన్న నిష్పత్తి యథాతథంగా కొనసాగుతుంది. అన్ని రాష్ట్రాల ప్రాధాన్యత సమంగా ఉంటుంది. కేవలం మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని త్వరితగతిన అమలు చేయడానికే కేంద్రం ఈ వ్యూహాన్ని రచిస్తున్నట్లు తెలుస్తోంది. డీలిమిటేషన్ పూర్తయితేనే మహిళలకు చట్టసభల్లో 33 శాతం కోటా దక్కుతుంది. గత ఏప్రిల్ నెలలో అవసరమైన సంఖ్యాబలం లేక ఈ బిల్లు ఆగిపోయింది. సెన్సస్ ముడిని తొలగిస్తే పునర్విభజన పనులు వేగంగా పూర్తవుతాయి. దీంతో మహిళా రిజర్వేషన్లు త్వరగా అమల్లోకి వస్తాయి. నవంబరు 30 నుంచి డిసెంబరు 3 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. లోక్‌సభ నవంబరు 30 నుంచి, రాజ్యసభ డిసెంబరు 2 నుంచి సమావేశం కానున్నాయి. ఈ సమావేశాల్లోనే సవరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు కసరత్తు జరుగుతోంది. ఇటీవల విపక్షాల నుంచి 26 మంది ఎంపీలు ప్రభుత్వ శిబిరానికి మద్దతుగా నిలిచారు. తాజా బలంపై ఆధారపడి బిల్లును నెగ్గించుకోవాలని కేంద్రం చూస్తోంది.

## డీలిమిటేషన్‌పై డీఎంకే మెత్తబడింది.. కానీ షరతులు!

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'నియోజకవర్గాల పునర్విభజన' (డీలిమిటేషన్) బిల్లుపై ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే) తన వైఖరిలో మార్పు సంకేతాలు ఇచ్చింది. గతంలో ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన డీఎంకే, ఇప్పుడు కేంద్రం తీసుకురాబోయే సవరించిన బిల్లును పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని ప్రకటించింది. తమ ఆందోళనలను, సూచనలను పరిగణనలోకి తీసుకుని కొత్త బిల్లును రూపొందిస్తే, దానికి మద్దతు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామని స్పష్టం చేసింది. ఈ పరిణామం జాతీయ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. డీఎంకే అధికార ప్రతినిధి టీకేఎస్ ఇళంగోవన్ మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో డీలిమిటేషన్ బిల్లు రాష్ట్రాల, ప్రాంతీయ పార్టీల ప్రాతినిధ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్న ఆందోళనలతో తాము వ్యతిరేకించామని ఆయన గుర్తుచేశారు. అయితే, ఇప్పుడు కేంద్రం తీసుకురాబోయే కొత్త బిల్లు స్వరూపాన్ని చూడకుండా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేమని తెలిపారు. 'పాత డీలిమిటేషన్ బిల్లును మేం వ్యతిరేకించాం. ఒకవేళ కేంద్రం తీసుకురాబోయే కొత్త బిల్లు ఆమోదయోగ్యంగా ఉంటే, మేం కూడా అంగీకరిస్తాం. ముందు బిల్లును రానివ్వండి. వారు బిల్లును ఎలా సవరించారో చూడాలి. దానివల్ల రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందా? లేదా? అనేది పరిశీలించాలి. దీనిపై రాష్ట్ర, ప్రాంతీయ పార్టీలే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది" అని ఇళంగోవన్ ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ వివరించారు.

### సర్పంచి కాకర్ల యువరేఖకు

# ముస్లిం సోదరుల అభినందనలు

దొర్నిపాడునవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని బురారెడ్డిపల్లె గ్రామపంచాయతీ సర్పంచిగా బిజెపి అభ్యర్థి కాకర్ల యువ రేఖను శుక్రవారం ఇందిరానగర్ కాలనీకి చెందిన ముస్లిం సోదరులు అభిమానులు యువరేఖ దంపతులుటిడిపి నాయకుడు



న్యాయవాది అయినకాకర్ల రమేష్ చౌదరి లను కలిసిపుష్పగుచ్ఛంఇచ్చిపూలమాలలు వేసి అభినందనలు తెలిపారు, ముస్లిం సోదరులు మాట్లాడుతూ మా కాలనీకి తాగునీటి కొరత, డ్రైనేజీ, సిసి రోడ్లు, వీధిలైట్లు ,స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు, గృహ నిర్మాణాలు,మొదలగుసమస్యలనుసర్పంచ్ యువరేఖదంపతుల కుతెలియజేశారుమాసమస్యలనుఅన్నింటిని5సంవత్సరాలలోపు తీర్చాలని వారు కోరారు అనంతరం కాకర్లయువరేఖ మాట్లాడుతూ నా భర్తరమేష్ చౌదరిసహకారంతో మీసమస్యల పరిష్కారం ,గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ఎన్నికల్లో పోటీ చేశానన్నారు, నా విజయానికి కృషిచేసినమీఅందరిసమస్యలను పరిష్కరించి మీ రుణం తీర్చుకుంటానన్నారు, రమేష్ చౌదరిమాట్లాడుతూఈ విజయం నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు మా బాబాయ్ అయినఅభిరుచి మధు మీ అందరి సహకారంతో అఖండ భారీమెజారిటీతోమాసతీమణియువరేఖను గెలిపించినందుకు మీకందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానుఅన్నారు దొర్నిపాడు మండలంలో బిజెపి పార్టీ ,కూటమి పార్టీల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు ప్రజలు కోరిన ప్రతి సమస్యను జిల్లాబిజెపి అధ్యక్షుని దృష్టికి తీసుకొని పోయి కేంద్ర ,రాష్ట్ర ,నిధులతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు,ఈకార్యక్రమంలోబిజెపి,కూటమి,కార్యకర్తలు,నాయకులు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు

## కత్తెర గుర్తుకు ఓటు వేయండి గ్రామ అభివృద్ధి చేస్తా .....

**-ప్రజలకు త్రాగునీటి సమస్య పరిష్కరిస్తా**

**-నా ప్రజలే నా దేవుళ్ళు నా ప్రజలే నా దైవం,,,,,**

**-సర్పంచ్ అభ్యర్థి డబ్బా ఈరన్న,,,,,,**



నందవరం పల్లె వెలుగు నవంబర్ 27 నందవరంలో కనక వీడు గ్రామానికి టిడిపి పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి డబ్బా ఈరన్న గురువారం ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా గెలిపించాలని గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు,సంక్షేమానికి కృషి చేస్తానని ఒక్కసారి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘన విజయం సాధించిన గజ్జెహళ్లి సర్పంచ్ ముల్ల నబీ రసూల్‌కు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఘన సన్మానం!

హోళగుంద పల్లె వెలుగు నవంబర్:27 గజ్జెహళ్లి గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం



సాధించిన ముల్ల నబీ రసూల్ ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి ముల్ల నబీ రసూల్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామ ప్రజల విశ్వాసాన్ని ఓట్ల రూపంలో చాటుకుని సర్పంచ్‌గా విజయం సాధించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పు బాధ్యతను మరింత పెంచుతుందని, గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలన సాగించాలని ఆకాంక్షించారు.
అధికారం కోసం కాదు.. ప్రజల ఆకాంక్షల కోసం పనిచేయాలి! ప్రజలు ఇచ్చిన విజయాన్ని గ్రామ అభివృద్ధికి పునాదిగా మార్చుకోవాలి! అన్నదే ఈ విజయానికి అసలైన అర్థం.

## శ్రీ చౌడేశ్వరి దేవస్థానానికి విరాళం

బనగానపల్లె , నవంబర్ 27, పల్లెవెలుగు మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి డోన్ పట్టణానికి చెందిన భోగోలు చిన్న రంగారెడ్డి, ఆయన సతీమణి రామలక్ష్మమ్మ, వారి కుమారులు మధుసూదన్ రెడ్డి, లక్ష్మికాంత రెడ్డి ఆలయ అభివృద్ధి కొరకు రూ"50,016/- ల చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి ల సమక్షంలో ఆలయ అర్చకులకు శుక్రవారం అందచేశారు.



# మినుము, పెసర, సెనగ పంటల సాగు పై రైతులకు కిసాన్ గోష్టి

దొర్నిపాడునవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్ ,గుంటూరు)డా. రాజమణి నంద్యాల ప్రాంతీయ



దొర్నిపాడు మండలం లోని క్రిష్టిపాడుగ్రామంలో సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యం లో మినుము, పెసర ,సెనగ పంటల సాగుపై శుక్రవారం కిసాన్ గోష్టికార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గఅపరాల ప్రధాన శాస్త్రవేత్త, (లాం పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డా,నీలిమమంజునాథ,డా.చైతన్య,జిల్లా వనరుల కేంద్రం, నంద్యాల నుంచి సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర రెడ్డి,మండల వ్యవసాయ అధికారి ప్రమీల,హాజరయ్యారు. ప్రధాన శాస్త్రవేత్త డా.రాజమణి మినుము,పెసర పంటల సాగు విధానం లో మెలకువలు అలాగే రైతులకు సాగు లో ఉన్న సందేహాలనునివృతిచేశారు.డా.నీలిమ శనగ,మినుము మరియు పెసర పంటలలో మేలైన రకాలను రైతులకు తెలియజేశారు.డా.మంజునాథ పురుగు ఆశించినపుడు ఏ ఏ మందులు ఏ విధంగా పిచికారి చేయాలనే విధానాలను రైతులకువివరించారు.డా.చైతన్యపప్పు ధాన్యాలలో ముఖ్యంగా వచ్చే తెగుళ్లు వాటి నివారణ విధానాలను రైతులకు తెలియజేశారు.జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నయ్యప్రస్తుత బెట్టపరిస్తితుల్లోపాటించాల్సిమే లకువలగురించివివరించారు.మండల వ్యవసాయ అధికారి ప్రమీల రైతులకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఖీఖీూ విధానం లో ఎరువుల ఏ విధంగా పొందాలనే విషయాన్ని వివరించారు అలాగే ప్రస్తుతం సాగు చేసిన పంటలు అన్నింటికి పంటల బీమా ప్రీమియం మీసేవ కేంద్రాల లో డిసెంబర్ 15 లోగా చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

# ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి ,,,,,

**--అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో ఉంటాం,,,,, --డ్రైనేజీలు సిసి రోడ్లు అభివృద్ధి చేస్తా,,,,, --సర్పంచ్ అభ్యర్థి కే ,పద్మావతమ్మ**

నందవరం పల్లె వెలుగు నవంబర్ 27 నందవరం మండలంలో టి. సోమలగురు గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కే. పద్మావతమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వెంకటేశ్వర రెడ్డి సతీమణి కే. పద్మావతమ్మ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తన భర్త వెంకటరామిరెడ్డి గత 15 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీని నమ్ముకొని పార్టీ కోసం అనేక సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. తనకు కేటాయించిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి ఇంటికి తాగునీరు అందించి నీటి సమస్య లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో



గెలిపించాలని పద్మావతమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి. సోమలగురు గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యం.. కూటమి ఐక్యతే బలంగా- గడ్డం



బనగానపల్లె, నవంబర్ 27, పల్లెవెలుగు గ్రామాల అభివృద్ధి లక్ష్యం కూటమి ఐక్యత బలంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కలిసికట్టుగా ముందుకు సాగి విజయం సాధిస్తున్నట్లు టిడిపి సీనియర్ నాయకులు గడ్డం రామకృష్ణారెడ్డి, కోవెలకుంట్ల జడ్పిటిసి సభ్యులు గడ్డం నారాయణమ్మలు తెలిపారు . శుక్రవారం కోవెలకుంట్ల తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గడ్డం రామకృష్ణ రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు గడ్డం నారాయణమ్మ లు మాట్లాడుతూ కార్పొరేషన్,మున్సిపాలిటీలు,నగర పంచాయతీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం,జనసేన, భారతీయ జనతా పార్టీలు ఏ విధంగా కలిసికట్టుగా పనిచేశాయో,అదే స్ఫూర్తితో రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూడా కూటమి పార్టీలన్నీ సమన్వయంతో ముందుకు సాగుతాయని స్పష్టం చేశారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించడం వల్ల ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.సానిక సంస్థల పదవుల్లో కూటమి భాగస్వామ్య పార్టీలకు సముచిత అవకాశం కల్పించడం కూటమి ఐక్యతకు,పరస్పర గౌరవానికి నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేసే త్రిపుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందిస్తూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కూటమి రెండున్నరేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. బీసీలకు రాజకీయంగాసముచిత ప్రాధాన్యత కల్పించడమే లక్షంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వైసీపీ పాలనలో బీసీల రాజకీయ రిజర్వేషన్లు తగ్గడం వల్ల సుమారు 16,800 మందిబీసీ ప్రజాప్రతినిధులు రాజకీయ అవకాశాలు కోల్పోయారని విమర్శించారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నించగా, న్యాయపరమైన అడ్డంకులు ఎదురయ్యాయని తెలిపారు. అయినప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి పార్టీ వరంగా 40 శాతానికి పైగా ప్రాతినిధ్యం కల్పిస్తూ సామాజిక న్యాయానికి కూటమి ప్రభుత్వం కృషి చేసిందన్నారు.రాష్ట్రంలో ఇటీవల ప్రతికూల వాతావరణ ప్రభుత్వం సమర్థవంతమైన పరిస్థితులు ఎదురైనప్పటికీ, సాగునీటి నిర్వహణ,ముందస్తు చర్యలతో పరిస్థితులను నియంత్రించేందుకు కృషి చేసిందని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బెదిరింపులు, దాడులు అక్రమాలతో ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించారని విమర్శించారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రశాంతమైన, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాస్వా బద్ధంగా ఎన్నికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధిలో గ్రామాల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి గ్రామంలో వసతులు కల్పించి, రహదారులు, తాగు పారిశుద్ధం, సాగునీరు వంటి సదుపాయాలను మెరుగుపరిచి గ్రామాలను ప్రగతి బాటలో నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్షంమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,ప్రజలకు మెరుగైన పాలన, సంక్షేమ పథకాల సమర్థవంతమైన ఆ కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తారని, రెండో విడత గ్రామ పంచాయతి ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వం బలపరిచే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### పెద్దహ్యాటలో ఘనంగా శ్రీశ్రీ భక్త కనకదాసు

# 539వ జయంతి వేడుకలు

**--ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కనకదాసు జయంతికి సెలవు ప్రకటించాలి -- గ్రామ పెద్దలు, యువత డిమాండ్**

హోళగుంద పల్లె వెలుగు నవంబర్:27 హొళగుంద మండలం పెద్దహ్యాట గ్రామంలో శ్రీశ్రీ భక్త కనకదాసు 539వ జయంతి వేడుకలను శుక్రవారం మాదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కనకదాసు విగ్రహ ప్రతిష్ఠాపన చేయనున్న ప్రదేశంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోర్డు వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు మాట్లాడుతూ కనకదాసు కేవలం భక్తుడే కాకుండా గొప్ప తత్వవేత్త, సంగీతకారుడు, కవి, కీర్తనాకారుడని కొనియాడారు. ఆయన అసలు పేరు తిమ్మప్ప నాయక అని, 1509లో కర్ణాటకలోని బాడ గ్రామంలో బీరప్ప, బచ్చమ్మ దంపతులకు జన్మించారని తెలిపారు. చిన్న వయసులోనే ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకొని భక్తి మార్గంలో పయనించారని పేర్కొన్నారు.

నరసింహ స్తోత్రం, మోహన తరంగిణి, నల చరిత్ర, హరిభక్తి సార వంటి అనేక భక్తి గ్రంథాలను రచించి ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించారని వివరించారు. ఆయన రచించిన కీర్తనల్లోని తాత్విక భావాలు సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యేలా సరళమైన భాషలో ఉండటం ఆయన ప్రత్యేకత అని అన్నారు.

ఉడిపి శ్రీకృష్ణ దేవాలయంతో కనకదాసుకు ఉన్న అనుబంధం భక్తి చరిత్రలో చిరస్మరణీయమని ప్రకటించిందని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా శ్రీశ్రీ భక్త కనకదాసు జయంతిని అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని గ్రామ పెద్దలు, యువకులు ప్రభుత్వాన్ని కోరారు. కనకదాసు బోధించిన సమానత్వం, భక్తి, మానవత్వం, కులవివక్షకు వ్యతిరేకమైన సందేశాలను నేటి తరానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు.



ప్రవేశం నిరాకరించబడినప్పటికీ, ఆలయం వెలుపలే ఉండి శ్రీకృష్ణుడిని కీర్తిస్తూ భక్తిని చాటుకున్నారని గుర్తుచేశారు. ఆయన అచంచల భక్తికి గుర్తుగా ఆలయంలోని శ్రీకృష్ణుడి విగ్రహం పడమర దిశగా దర్శనమిస్తుందని, కనకదాసు కిటికీ ద్వారా స్వామివారిని దర్శించుకున్నారని వివరించారు.

**కర్ణాటక తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ సెలవు ప్రకటించాలి**

కర్ణాటక ప్రభుత్వం కనకదాసు జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ సెలవు దినంగా ఈ కార్యక్రమంలో గ్రామ కుల పెద్దలు, యువకులు, మాదాసి కురువ సంఘం నాయకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని కనకదాసుకు ఘనంగా నివాళులర్పించారు.

## బనగానపల్లె మండలం లో చివరి రోజు ఎన్నికల హోరాహోరీగా ప్రచారం...

బనగానపల్లె, నవంబర్ 27,పల్లెవెలుగు బనగానపల్లె మండలంలోని పాతపాడు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి భూమిరెడ్డి అపర్ణ రెడ్డి శుక్రవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని యువతకు అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. నవంబర్ 29 వ తేదీన జరిగే పోలింగ్ రోజున పాతపాడు గ్రామపంచాయతీ ప్రజలు తమకు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి ఓటింగ్‌లో పాల్గొననున్నారు. ప్రజల ఆశీస్సులతో, స్థానిక టిడిపి నాయకుల సహకారంతో పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. తనను గెలిపిస్తే పంచాయతీలోని సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రతి వీధికి మెరుగైన, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర సౌకర్యాలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాతపాడు గ్రామపంచాయతీ పరిధిలోని సాదుకొట్టం, మాదాసుపల్లె, జోలాపురం కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.





## సమాజ సమానత్వానికి బాటలు వేసిన మహనీయుడు కనకదాసు.

**భక్తి, సాహిత్యం, సంగీతం ద్వారా సామాజిక చైతన్యానికి విశేష కృషి.**

ఆదోని (పల్లె వెలుగు): 16వ శతాబ్దానికి చెందిన మహనీయుడు, హరిదాస సంతు, తత్వవేత్త, కవి, వాగ్గేయకారుడు, సంఘ సంస్కర్త కనకదాసు. భక్తి మార్గంలో పయనిస్తూనే సామాజిక అసమానతలను ప్రశ్నించి, సమానత్వం, మానవత్వం, నైతిక విలువలను ప్రజల్లో పెంపొందించేందుకు తన రచనలు, కీర్తనలను సాధనంగా మలిచారు. కనకదాసు అసలు పేరు తిమ్మప్ప నాయక. కర్ణాటకలోని హావేరి జిల్లా బంకాపుర సమీపంలోని బాడ గ్రామంలో బీరెగౌడ, బచ్చమ్మ దంపతులకు జన్మించారు. కురుబ కుటుంబానికి చెందిన ఆయన తొలినాళ్లలో బంకాపుర కోటలో యోధుడిగా, దండనాయకుడిగా పనిచేశారు. ఒక యుద్ధంలో తీవ్రంగా గాయపడిన అనంతరం జీవితంపై వైరాగ్యం కలిగి ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకున్నట్లు చరిత్ర చెబుతోంది.




**వ్యాసతీర్థుల శిష్యరికం**

ద్వైత వేదాంత సంప్రదాయానికి చెందిన ప్రముఖ సంతు వ్యాసతీర్థుల శిష్యరికాన్ని స్వీకరించిన కనకదాసు భక్తి మార్గంలో తన జీవితాన్ని కొనసాగించారు. మధ్వాచార్యుల ద్వైత సిద్ధాంతాన్ని అనుసరిస్తూ కాగినెలె ఆదికేశవ స్వామిని ఆరాధ్య దైవంగా భావించారు. ఆయన రచనలన్నింటిలోనూ 'కాగినెలె ఆదికేశవ' అనే ముద్ర కనిపిస్తుంది.

**భక్తికి ప్రతీక 'కనకన కిండి'**

ఉడిపి శ్రీకృష్ణ ఆలయంలో కుల వివక్ష కారణంగా ప్రవేశం లభించకపోవడంతో ఆలయం వెనుక కూర్చుని కనకదాసు కృష్ణుడిని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్థించినట్లు ప్రతీతి. ఆయన భక్తికి మెచ్చిన శ్రీకృష్ణుడు ఆలయ గోడలో చీలిక ఏర్పడేలా చేసి పడమర వైపు తిరిగి దర్శనమిచ్చాడని విశ్వాసం. నేడు ఈ ప్రాంతాన్ని లి'కనకన కిండి'లిగా పిలుస్తారు. ఈ ఘట్టం భక్తికి కులం, వర్గం అడ్డంకులు కావని చాటి చెప్పే ప్రతీకగా నిలిచింది.

**సాహిత్యానికి అపూర్వ సేవ**

కనకదాసు రచనలు భక్తితో పాటు సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబిస్తాయి. మోహనతరంగిణి, నళచరిత్రె, రామధాన్యచరితె, హరిభక్తిసార వంటి ప్రముఖ రచనలు ఆయన సాహిత్య ప్రతిభకు నిదర్శనాలు.

ప్రత్యేకంగా లి'రామధాన్యచరితె'లిలో రాగి, వరి మధ్య జరిగే రూపక సంభాషణ ద్వారా సమాజంలోని వర్గ భేదాలను ప్రతిబింబిస్తూ సామాన్యుల జీవితాన్ని, శ్రమను, ఆత్మగౌరవాన్ని గొప్పగా చాటారు.

**కీర్తనలతో ప్రజల్లో చైతన్యం**

పురందరదాసుతో పాటు హరిదాస సంప్రదాయంలో ప్రముఖ స్థానాన్ని సంపాదించిన కనకదాసు సరళమైన వాడుక కన్నడలో అనేక కీర్తనలు, ఉగాభోగాలు, సుళాదులు, ముండిగెలు రచించారు. భక్తి, నైతికత, క్రమశిక్షణ, మానవత్వం వంటి విలువలను తన రచనల ద్వారా ప్రజలకు చేరువ చేశారు.కనకదాసు జీవితం భక్తికి మాత్రమే పరిమితం కాకుండా సామాజిక సమానత్వం, మానవ గౌరవం, సాహిత్య చైతన్యం, ఆధ్యాత్మిక విలువలకు ప్రతీకగా నిలిచింది. అందుకే శతాబ్దాలు గడిచినా ఆయన సాహిత్యం, సందేశం నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తోంది.

## సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలిద్దాం



బనగానపల్లె , నవంబర్ 27, పల్లెవెలుగు సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దామని శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జేఎస్ఎస్ బ్రహ్మానంద ఆచారి పేర్కొన్నారు. శుక్రవారం మండలం చెరువు పల్లె గ్రామంలో శ్రీ జై కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జే ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో చెరుపల్లె మసీదు ఫౌండేషన్ వారి సహకారంతో విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద ఆచారి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలన్నారు. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. చిన్నపిల్లలతో పని చేయించుకోవడం చట్టరీత్యా నేరమని, మీ పిల్లలకు విద్య నేర్పిస్తే ఆస్తి ఇచ్చిన దాని కంటే ఎక్కువ అన్నారు. బాల కార్మిక వ్యవస్థ వల్ల కలిగే నష్టాలు, చదువుకోవటం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం నాగ సుదర్శన్, పలుకూరు కరెంట్ రాజు ,సుబ్బరాయుడు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు ఎమ్మెల్యేను

### మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పరిషత్ చైర్మన్

బనగానపల్లె, నవంబర్ 27, పల్లెవెలుగు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ,టిడిపి



నంద్యాల పార్లమెంటు ఇంచార్జి మంద్రా శివానందరెడ్డి లను నంద్యాల జిల్లా పరిషత్ చైర్మన్ షేక్ బుర్హానుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం నందికొట్కూరులో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ,టిడిపి నంద్యాల పార్లమెంటు ఇంచార్జి మంద్రా శివానందరెడ్డి లను జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎన్నికైన షేక్ బుర్హానుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ను అందజేశి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ బుర్హానుద్దీన్ మాట్లాడుతూ తనను జిల్లా పరిషత్ చైర్మన్ గా చేసేందుకు సహకరించిన జిల్లాలోని అందరు ఎమ్మెల్యేలను కలిసి అభినందనలు తెలుపుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్ ,ఎమ్మెల్యేల సహకారం వలనే తనకు జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎన్నికయ్యానని తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## దూదేకుల గౌస్ మొహిద్దీన్ మృతి

**నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



బనగానపల్లె, నవంబర్ 27, పల్లెవెలుగు పట్టణంలోని మంగళవారం పేట కు చెందిన టీచర్ దూదేకుల దస్తగిరి తండ్రి దూదేకుల గౌస్ మొహిద్దీన్ ( 77 ) అనారోగ్యం తో శుక్రవారం మృతి మృతి చెందారు .దూదేకుల గౌస్ మొహిద్దీన్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించే ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని వెంట భానుముక్కల సహకార సంఘం మాజీ అధ్యక్షులు నీలి శ్రీనివాసులు, వైసిపి నాయకులు మద్దిలేటి స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నంద్యాలలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ సంచలన వ్యాఖ్యలు.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా కేంద్రంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్యులను ఎన్నికల ఓట్ల సమయంలో వాడుకొని ధర్మం తప్పడం సరైంది కాదని, నంద్యాలలో అదే జరిగిందంటూ వ్యాఖ్యానించారు. ఆర్యవైశ్యులకు ఎవరైతే అన్యాయం, ద్రోహం చేయడంతో పాటు ధర్మం తప్పారు. రాబోయే రోజుల్లో మా సత్తా ఏమిటో చూపిస్తామని అన్నారు. మాతో లాభం పొందే నాయకులు నంద్యాలనే కాదు రాష్ట్రంలోనే ప్రతి నాయకులు గుర్తుపెట్టుకోవాలి అంటూ టీజీ వెంకటేష్ వ్యాక్సించారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి పల్లకి సేవ మహోత్సవం



బనగానపల్లె, నవంబర్ 27, పల్లెవెలుగు మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానంలో పల్లకి సేవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు . శుక్రవారం మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవి దేవస్థానంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి ల ఆధ్వర్యంలో పల్లకి సేవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు .భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు

### తాను జై జగన్ అన్నట్లు అవాస్తవ,

## తప్పుడు ప్రచారం.

**మంత్రి ఫారుక్ కుటుంబానికి నాకు నేటికీ మంచి సత్సంబంధాలు వున్నాయి.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. తాను జై జగన్ అన్నట్లు కొందరు కోవర్టులు అబద్ధపు, తప్పుడు ప్రచారం చేస్తూ, మంత్రి ఎన్ ఎం డి ఫారుక్ కు, ఆయన కుటుంబానికి తనకున్న అనుబందాన్ని దూరం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఇది పూర్తిగా అవాస్తవం అన్నారు. నంద్యాల మండలం కానాల గ్రామ సర్పంచ్ కౌంటింగ్ వద్ద గ్రామస్థులు కాకుండా బయటి వ్యక్తులు వచ్చి అల్లర్లు చేయడం, మా బంధువులపై దాడులు చేయడం, కరెంటు తీసి, బ్యాలెట్ బాక్స్ లు ఎత్తికెళ్లడం జరగడం తో మా బంధువుల సమాచారం మేరకు గురువారం రాత్రి 8 గంటల సమయంలో తాను కానాలకు వెళ్లి ఘర్షణ కరెక్ట్ కాదు అని తాను ఎవరితో ఏమి మాట్లాడకుండా పరిస్థితి గమనిస్తూ చూస్తూ ఉన్నానేగాని, ఎవరిని తాను ఏమి మాట్లాడలేదు. ఎవరికీ అనుకూలంగా మాట్లాడలేదు అన్నారు. కానాలలో కౌంటింగ్ కేంద్రం వద్ద జరిగిన సంఘటన లో గొడవలు ఉద్రిక్తతకు దారి తీయడం మంచిది కాదని ఇరు వర్గాల వారికి సర్ది చెప్పేందుకు కానాలకు వెళ్లడం జరిగిందని, అక్కడ మంత్రి ఫరూక్ కుమారుడు ఫిరోజ్ కు ఎదుర్పడిన మాట వాస్తవమేనని అన్నారు. నేను జై జగన్ అన్న మాట పూర్తి గా అవాస్తవమని, మంత్రి ఫారుక్ కుమారుడు ఎన్ ఎం డి ఫిరోజ్ తనకు సోదరుడితో సమానమని, తాను జై జగన్ అన్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అటువంటి తప్పుడు ప్రచారం మానుకోవాళ్లని సూచించారు. నేను ఏంటో మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి తెలుసు అని ఆ కుటుంబానికి నన్ను దూరం చేయటం జరగని పని అని టీడీపీ నాయకుడు నరహరి విశ్వనాథరెడ్డి శుక్రవారం మీడియా ప్రతినిధులకు తెలిపారు.

## గజ్జెహళ్లి గ్రామంలో ఘనంగా భక్త కనకదాసు 539వ జయంతి వేడుకలు

హోళగుంద పల్లె వెలుగు నవంబర్:27 గజ్జెహళ్లి గ్రామంలో భక్త కనకదాసు 539వ జయంతి



వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తి సందడి నెలకొంది. హరే శ్రీనివాస భజన మండలి, కోలన్న టీమ్, డోలు కళాకారులు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భజనలు, కోలాటం, డోలు వాయిద్యాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కులమతాలకు అతీతంగా సమానత్వం, మానవత్వం, భక్తి మార్గాన్ని చాటిచెప్పిన మహనీయుడు భక్త కనకదాసు అని పలువురు కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, కోలన్న టీమ్, డోలు కళాకారులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోరుమానుకొండ గ్రామపంచాయతీ టిడిపి అభ్యర్థి గాజుల లక్ష్మి దేవమ్మ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక



బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి నవంబర్ 27 :- గోరుమానుకొండ గ్రామపంచాయతీ టిడిపి అభ్యర్థి గాజుల లక్ష్మి దేవమ్మ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పెద్ద వెంకటేశ్వర్లు, బాబు, మధు, రవీంద్ర నాయక్, రాముడు, నాగేశ్వరావు నాయక్, గుద్దేటి అంజి, జంగం కృష్ణయ్య, చిన్న మద్దిలేటి, చిన్న వెంకటేశ్వర్లు తదితరుల ఆధ్వర్యంలో రాజీమార్గంలో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా అందరూ ఏకాభిప్రాయంతో లక్ష్మి దేవమ్మను సర్పంచ్ గా ఎన్నుకున్నట్లు పెద్దలు తెలిపారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

# 24 గంటల తాగునీటి ప్రాజెక్టుపై ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి సమీక్ష,,,,

**పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశం,,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 27 గంటల తాగునీరు అందించాలనే లక్ష్యంతో తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే పనులను వేగవంతం చేసి, నాణ్యతతో నిర్ణీత తీసుకోవాలని అధికారులకు సూచించారు.





డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్, నూతన కౌన్సిలర్లు, కమిషనర్, సంబంధిత అధికారులతో తాగునీటి పైప్‌లైన్ ప్రాజెక్టు మరియు పట్టణంలోని ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనుల ప్రస్తుత స్థితి, ఇప్పటివరకు జరిగిన పురోగతి, పెండింగ్‌లో ఉన్న పనులు, పూర్తి చేయాల్సిన గడువులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మిగనూరు ప్రజలకు 24 సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**క్షేత్రస్థాయిలో ప్రాజెక్టు పనుల పరిశీలన**

అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి పట్టణంలోని 17వ వార్డు మేకల బజార్, 32వ వార్డు ఇందిరా నగర్, 27వ మరియు 28వ వార్డుల ఎంఎస్ నగర్ ప్రాంతాల్లో పర్యటించి పైప్‌లైన్ పనుల పురోగతిని పరిశీలించారు. స్థానిక సమస్యలు, ఇతర మౌలిక వసతుల అవసరాలను అనంతరం ఆయా వార్డుల పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై రాబోయే పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచాని సునీత, కమిషనర్, డీఈ మరియు మున్సిపల్ సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతిరామ్ ఆసుపత్రిలో అరుదైన కాలేయ శస్త్రచికిత్స

# విజయవంతం.

● **25 ఐ 20 సెంటీమీటర్ల భారీ లివర్ హెమాంగియోమాను తొలగించిన వైద్య బృందం. ● ప్రాణాపాయ స్థితి నుంచి కోలుకుంటున్న రోగి. ● శాంతిరాం హాస్పిటల్ లో అద్భుత విజయం.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల



శాంతిరాం హాస్పిటల్ లో డాక్టర్ల అద్భుత విజయం, పొత్తికడుపు నొప్పి, కడుపు ఉబ్బరంతో బాధపడుతూ 43 ఏళ్ల శివరాముడు తొలుత మరో ఆసుపత్రిలో చికిత్స పొందారు. అక్కడ ఆయనకు కాలేయంలో పెద్ద గడ్డ (లివర్ అబ్సెస్) ఉన్నట్లు నిర్ధారించి, పిగ్‌టెయిల్ డ్రైనేజ్ ట్యూబ్‌ను ఏర్పాటు చేశారు. అయితే, ట్యూబ్ ఏర్పాటు చేసిన రెండో రోజున దాని నుంచి రక్తస్రావం ప్రారంభం కావడంతో మెరుగైన చికిత్స కోసం నంద్యాలలోని శాంతిరామ్ ఆసుపత్రికి రెఫర్ చేశారు.

శాంతిరామ్ ఆసుపత్రిలో ఇంటర్వెన్షనల్ రేడియాలజీ నిపుణులు నిర్వహించిన తదుపరి పరీక్షల్లో, అది కాలేయంలో చీము గడ్డ కాదని, కాలేయం ఎడమ భాగంలో ఏర్పడిన సుమారు 25 ఐ 20 సెంటీమీటర్ల భారీ రక్తనాళాల గడ్డ (జైంట్ లివర్ హెమాంగియోమా) అని గుర్తించారు.

రక్తస్రావాన్ని నియంత్రించేందుకు వైద్యులు హెపాటిక్ ఆర్టరీ ఎంబోలైజేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. అయినప్పటికీ రక్తస్రావం కొనసాగడంతో, రోగి ప్రాణాలను కాపాడేందుకు సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం వైద్యులు అత్యవసర శస్త్రచికిత్సకు నిర్ణయించారు.

ఈ క్రమంలో ఎక్స్‌టెండెడ్ లెఫ్ట్ హెపటెక్టమీ విత్ కాడేట్ లోబ్ ప్రిజర్వేషన్ అనే క్లిష్టమైన శస్త్రచికిత్సను సుమారు ఎనిమిది గంటల పాటు శ్రమించి విజయవంతంగా పూర్తి చేశారు. శస్త్రచికిత్స సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తలేదని, రోగి ప్రస్తుతం కోలుకుంటున్నారని వైద్య బృందం వెల్లడించింది. ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సలో డాక్టర్ బి.టి. సునీల్ భరత్, డాక్టర్ ఉమా మహేశ్వర రెడ్డి, డాక్టర్ మురళి హరీష్ కీలక పాత్ర పోషించారు.

అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ చెన్నకేశవ ఆధ్వర్యంలో అనస్థీషియా బృందం సేవలందించింది. రేడియాలజీ డిపార్ట్‌మెంట్‌లో డాక్టర్ ఫణీల్ కుమార్, డాక్టర్ నవీన్ కుమార్ గోదా పాల్గొన్నారు. ఇతర వైద్య, నర్సింగ్ సిబ్బంది కూడా చికిత్సలో భాగస్వాములయ్యారు.

ఈ చికిత్సకు అవసరమైన నిర్వహణ, సమన్వయంలో శాంతిరామ్ ఆసుపత్రి యాజమాన్యం పూర్తి సహకారం అందించింది.

అరుదైన, క్లిష్టమైన కాలేయ వ్యాధిని గుర్తించి, రక్తస్రావాన్ని నియంత్రించి, అత్యవసర శస్త్రచికిత్స ద్వారా రోగికి మెరుగైన చికిత్స అందించడం పట్ల శాంతిరామ్ ఆసుపత్రి వైద్య బృందం నైపుణ్యం, సమన్వయం ప్రశంసనీయం.



## నూతన సర్పంచులకు టీడీపీ నేతల అభినందనలు.

**మీనాక్షి నాయుడు, ఉమాపతి నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన విజేతలు.**

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో సర్పంచులుగా ఘన విజయం సాధించిన నూతన సర్పంచులు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొంకా మీనాక్షి నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు కొంకా ఉమాపతి నాయుడులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులకు మీనాక్షి నాయుడు, ఉమాపతి నాయుడు అభినందనలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నూతన సర్పంచులు నాయకుల ఆశీస్సులు తీసుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.








# పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయఢంకా.

**-నంద్యాల నియోజకవర్గంలో 15 సర్పంచ్ స్థానాల కైవసం.**
**-మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసం వద్ద మిన్నంటిన సంబరాలు .**
**-తాజాగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి మద్దతుదారులు మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో శుక్రవారం నంద్యాల పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసం వద్ద విజయోత్సవ సంబరాలు మిన్నంటాయి. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఆయా గ్రామాల నుంచి గెలుపొందిన సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సీఈసీ సభ్యులు పీపీ నాగిరెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకులు పీపీ మధుసూదన్ రెడ్డిలను



మర్యాదపూర్వకంగా కలిశారు. తమ గెలుపునకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ నాయకులకు పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. నంద్యాల మండలం: మొత్తం 17 గ్రామ పంచాయతీ స్థానాలకు గాను వైఎస్సార్‌సీపీ బలపరిచిన 10 మంది సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. గోస్పాడు మండలంలో 5 గ్రామ పంచాయతీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు సర్పంచ్‌లుగా గెలుపొందారు. ప్రజా తీర్పుతో గ్రామాల్లో అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని, గెలిచిన ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని ఈ సందర్భంగా నేతలు సూచించారు.

# నంద్యాల టీడీపీలో భూమా బ్రహ్మానందరెడ్డి హవా.

**-గ్రామస్థాయి ప్రజాప్రతినిధుల క్యూ.**
**-మాజీ ఎమ్మెల్యేతో సర్పంచులు,వార్డు మెంబర్ల మర్యాదపూర్వక భేటీ.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల నియోజకవర్గ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయి నాయకుల సందడి ఆసక్తికరంగా మారింది. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని పలువురు టీడీపీ ప్రజాప్రతినిధులు,నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. నంద్యాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామ టీడీపీ సర్పంచ్ అన్నపురెడ్డి సురేందర్ రెడ్డి,గోస్పాడు మండలం చింతమట్ల గ్రామ టీడీపీ సర్పంచ్ పరమేశ్వర్ రెడ్డి,జూలెపల్లి గ్రామ సర్పంచ్‌తో పాటు పలువురు వార్డు మెంబర్లు,టీడీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని కలిసి తమ అభిమానం,గౌరవాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా వారిని ఆత్మీయంగా పలకరించిన నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ,ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

**..గ్రామస్థాయి నుంచి పార్టీ పటిష్టతే లక్ష్యం.**

నంద్యాల నియోజకవర్గంలో టీడీపీకి గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు,కార్యకర్తలే వెన్నెముకగా నిలుస్తున్నారు. సర్పంచులు,వార్డు మెంబర్లు,స్థానిక నాయకులు మాజీ ఎమ్మెల్యేతో సమావేశం కావడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ,కార్యకర్తలకు అండగా నిలవడం ద్వారా పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తానికి ఈ భేటీ కేవలం మర్యాదపూర్వక కలయికకే పరిమితం కాకుండా నంద్యాల నియోజకవర్గంలో టీడీపీ నాయకుల మధ్య ఐక్యత,సమన్వయానికి అద్దం పట్టిందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

# కోటేకల్ గ్రామపంచాయతీ పరిధిలో గడ్డం నరసన్న విస్తృత ప్రచారం..

**● అడుగడుగునా ప్రజల ఆదరణ,,,,, ● కోటేకల్, నక్కలమిట్ట, చెన్నాపురం, బోడబండ గ్రామాల్లో,,,,, ● హోరాహోరీగా ఎన్నికల ప్రచారం,,,,, ● ప్రతి గ్రామంలోనూ ప్రజలను కలుస్తూ ఓటు అభ్యర్థించిన,,,,, ● సర్పంచ్ అభ్యర్థి గడ్డం నరసన్న,,,, ● మంచం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి, ,,,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 27 ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి శ్రీ గడ్డం నరసన్న ఎన్నికల ప్రచారాన్ని విస్తృతం చేశారు. గ్రామపంచాయతీ పరిధిలోని కోటేకల్, నక్కలమిట్ట, చెన్నాపురం, బోడబండ గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను నేరుగా కలుసుకున్నారు. ప్రతి గ్రామంలోనూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను పలకరిస్తూ తనకు మద్దతు ఇవ్వాలని, మంచం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు.

ప్రచారానికి వెళ్లిన ప్రతి గ్రామంలోనూ గడ్డం నరసన్నకు స్థానిక ప్రజలు, అభిమానులు, మద్దతుదారుల నుంచి ఆదరణ లభించింది. గ్రామాల్లో ఆయన పర్యటన సందర్భంగా పలువురు ప్రజలు స్వాగతం పలుకుతూ తమ మద్దతు తెలిపారు. ప్రజలతో మమేకమవుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని ముందుకు



తీసుకెళ్తున్నారు.

కోటేకల్ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారాన్ని ఉధృతం చేసిన గడ్డం నరసన్న, తన ఎన్నికల గుర్తు మంచం అని ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. ప్రచార కార్యక్రమాల్లో మద్దతుదారులు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. గ్రామాల వారీగా సాగుతున్న ప్రచార కార్యక్రమాలతో ఎన్నికల సందడి నెలకొంది.

ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి శ్రీ గడ్డం నరసన్న మాట్లాడుతూ.. కోటేకల్ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజల ఆదరణ, ఆశీర్వాదాలు తనకు ఎంతో విలువైనవని తెలిపారు. ప్రజల మద్దతుతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, ప్రతి ఒక్కరూ తన మంచం గుర్తును గుర్తుంచుకుని ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో మంచం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరారు.

# పాండవగల్లులో వైసీపీ మద్దతుదారుడి ఘన విజయం.

**-కొండగౌని పెద్ద గిడ్డయ్యకు 130 ఓట్ల మెజారిటీ.. 25 ఏళ్ల సీపీఎం పాలనకు తెర.**

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండల పరిధిలోని పాండవగల్లు గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో వైసీపీ మద్దతుదారు కొండగౌని పెద్ద గిడ్డయ్య ఘన విజయం సాధించారు. మొత్తం 1,313 ఓట్లు పోలవగా.. పెద్ద గిడ్డయ్యకు 563 ఓట్లు, అయ్యన్నకు 433 ఓట్లు, వెంకటేశ్వర్లుకు 244 ఓట్లు లభించాయి. దీంతో తన సమీప ప్రత్యర్థిపై 130 ఓట్ల మెజారిటీతో పెద్ద గిడ్డయ్య విజయం సాధించారు. ఈ ఎన్నికల ఫలితాలు పాండవగల్లు గ్రామ రాజకీయాల్లో కీలక మార్పుకు నాంది పలికాయి. గ్రామంలో సుమారు 25 ఏళ్లుగా కొనసాగుతున్న సీపీఎం పాలనకు తెరపడినట్లు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. అదేవిధంగా గ్రామంలోని 10 వార్డులకు గాను 7 వార్డుల్లో వైసీపీ మద్దతుదారులు, 3 వార్డుల్లో టీడీపీ మద్దతుదారులు విజయం సాధించారు. సర్పంచ్‌తో పాటు అత్యధిక వార్డులను వైసీపీ మద్దతుదారులు కైవసం చేసుకోవడంతో గ్రామంలో కొత్త రాజకీయ సమీకరణాలకు తెరలేచింది. విజయంతో వైసీపీ మద్దతుదారులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



## సర్పంచ్ఎన్నికల్లో70సంవత్సరాలచరిత్రను తిరగరాసినబిబి చెవ్వ శివకుమార్ రెడ్డి

దొర్నిపాడు నవంబర్ 27 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని కొండాపురంగ్రామ పంచాయతీకి గత70సంవత్సరాలనుండిజరుగుతున్నఎన్నికల్లో కేవలం111 ఓట్స్ మెజారిటీ ఉండేది, 2026 నవంబర్ 26వ జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఆ చరిత్రను కొండాపురం గ్రామము నుండి టిడిపి బలపరిచిన అభ్యర్థి చవ్వా శివకుమార్ రెడ్డి్ూ=జూ బలపరిచిన అభ్యర్థి పైడేలా నాగేంద్ర ప్రభాకర్ రెడ్డి పైన 170 ఓట్స్ మెజారిటీతో గెలిచి ఆ రికార్డును బద్దలు కొట్టిచరిత్ర సృష్టించాడని




గ్రామప్రజలుహర్షంవ్యక్తం చేస్తూ చెవ్వా శివకుమార్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు, శివ కుమార్ రెడ్డి గెలుపు గ్రామానికి మలుపైగ్రామ అభివృద్ధికి కృషి చేయాలని భాగ్యనగరం కొండాపురం,రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు ఈ సందర్భంగా సర్పంచిగా ఎన్నికైన శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నా గెలుపుకు విశేష కృషి చేసిన ఆర్లగడ్డ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్తపల్లి సురేంద్ర అదే విధంగా రెండు గ్రాముల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారికి రుణపడి ఉంటానని ఆయన అన్నారు ,ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారం ప్రజల ఆశీర్వాదంతో గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాననిఆయనఅన్నారు

## రెవెన్యూ వసూళ్ల లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలి.

**-బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి . - జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ రెవెన్యూ ఆర్జించే శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన ప్రగతి, బకాయిల వసూళ్లు, శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖకు నిర్దేశించిన త్రైమాసిక రెవెన్యూ లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన పురోగతి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాల సాధనకు చేపడుతున్న చర్యలు, ఎదురవుతున్న సమస్యలను శాఖల వారీగా సమగ్రంగా సమీక్షించారు. రెవెన్యూ బకాయిల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, నిర్ణీత లక్ష్యాలను సాధించేలా అధికారులు సమర్థవంతంగా చర్యలు చేపట్టాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం ద్వారా రెవెన్యూ వసూళ్లను మరింత మెరుగుపరచాలని, అమలు ప్రక్రియలో ఎదురయ్యే అంతరశాఖ సమస్యలను పరస్పర సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర లక్ష్యాల సాధనకు స్పష్టమైన కార్యాచరణ వ్యూహంతో ముందుకు సాగాలని అధికారులకు తెలిపారు.. సంబంధిత అధికారులు తమ శాఖలకు సంబంధించిన త్రైమాసిక రెవెన్యూ లక్ష్యాలు, సాధించిన ప్రగతి, బకాయిల వసూళ్ల పరిస్థితి, అంతర్ శాఖ సమన్వయ సమస్యలు, ప్రస్తుత సంవత్సర లక్ష్యాల సాధనకు చేపడుతున్న చర్యలు తదితర అంశాలను జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సమీక్ష సమావేశానికి కమర్షియల్ ట్యాక్స్, పోలీస్, మైన్స్ అండ్ జియాలజీ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ట్రెజరీ అండ్ అకౌంట్స్, లీగల్ మెట్రాలజీ, రిజిస్ట్రేషన్, విద్య, రవాణా, ప్రజా రవాణా, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖలకు చెందిన అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను మోసం చేశారు

**సిమెంట్ నగర్‌లో బుగ్గన అర్జున్ రెడ్డి ఎన్నికల ప్రచారం**

బేతంచెర్ల పల్లెవెలుగు నవంబర్ 27:-- సూపర్ సిక్స్ హామీల పేరుతో ప్రజలకు వాగ్దానాలు చేసి, వాటిని అమలు చేయకుండా మోసం చేశారని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు, యువ నాయకుడు బుగ్గన అర్జున్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం బేతంచెర్ల మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి రామతీర్థం రాధ (బండి మహేష్ భార్య) తో పాటు వార్డు సభ్యుల అభ్యర్థులను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తించి, డిసెంబర్ 2వ తేదీన జరిగే సర్పంచ్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ మాజీ చైర్మన్ సీహెచ్ చలం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ దూదేకుల దస్తగిరి, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వరరెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, గూని నాగేశ్వరరావు, మైనార్టీ నాయకులు సుభాన్, సిమెంట్ నగర్ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు చేరువగా పాలన,అభివృద్ధి, సంక్షేమ మా లక్ష్యం...అభ్యర్థి బెడదల పద్మావతమ్మ

బనగానపల్లె, నవంబర్ 27,పల్లెవెలుగు పల్లె పల్లె గ్రామ ప్రజలకు దగ్గరగా ప్రజాసేవలు చేస్తూ సుపరిపాలన అందించడానికి కష్టపడి పని చేస్తానని పాతపాడు సర్పంచ్ అభ్యర్థి బెడదల పద్మావతమ్మ తెలిపారు. ఈ మేరకు పాతపాడు గ్రామ పరిధిలోని మాదాసుపల్లె,సాదుకొట్టం జోలాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని పద్మావతమ్మ చేశారు. ఇంటింటికి తిరిగి వెళ్లి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ పాతపాడు గ్రామల అభివృద్ధికి కష్టపడి పని చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి గ్రామ ప్రజల సహాయ సహకారాలతో తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే అంతర్గత సంస్థ, మారుమూల పల్లెలకు సిమెంటు రోడ్లు వేపిస్తానని హామీ ఇచ్చారు.29 వ తేదీ న జరిగే ఎన్నికలలో తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమే ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రతి వీధికి మెరుగైన, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర సౌకర్యాలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు.ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో స్థానిక వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



# నువ్వా నేనా అన్న రీతిలో పల్లె పోరు.



రుద్రవరం. పల్లె వెలుగు:: రుద్రవరం మండలంలో ఈనెల 26న జరిగిన 20 గ్రామ పంచాయతీ ఎన్నికలలో టిడిపి బలపరిచిన అభ్యర్థులు 11 మంది విజయం సాధించగా వైసిపి బలపరిచిన 9 మంది అభ్యర్థులు పంచాయతీ సర్పంచులుగా విజయం సాధించారు. ఆయా గ్రామాలలో విజయం సాధించిన అభ్యర్థులకు ఎన్నికల అధికారులు డిక్లరేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం గెలుపొందిన అభ్యర్థులను ఆయా పార్టీల వారీగా పూలమాలలతో సన్మానించి విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. మండలంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ గా టిడిపి బలపరిచిన అభ్యర్థులు ఆలమూరు శెట్టి వేణుగోపాల్, హరి నగరం పెనుగొండ సుబ్బరాయుడు, బీరవోలు కూడాల సుశీలమ్మ, చందలూరు పుటికే వెంకట లక్ష్మమ్మ, చిలకలూరు ముళ్ళ హసీనా, చిన్న కంబలూరు జంగా నారాయణమ్మ, ధీ కొట్టాల భూమి రెడ్డి వరలక్ష్మి, కొండమాయపల్లి బండారు ఆదిలక్ష్మి దేవి, మందలూరు బండి వీరభద్రుడు, ముత్తలూరు నంద్యాల సూర్యనారాయణ రెడ్డి, పెద్ద కంబలూరు పగడాల శివమ్మ, వైసీపీ బలపరిచి గెలుపొందిన సర్పంచులు చిత్రేనిపల్లి జవ్వాజి చిన్నమాధవ, కోటకొండ డేగాని వెంకటేష్, నరసాపురం కరుణం వెంకోబారావు, పేరూరు షాగం జయమ్మ, ఆర్ నాగులవరం పర్వతం నరసింహులు, రుద్రవరం కే లక్ష్మీనరసమ్మ, శ్రీరంగాపురం మండ్ల లక్ష్మీనరసమ్మ, టి లింగం దిన్నె బద్రి పెద్ద వెంకటన్న, ఎల్లా వత్తుల దేవిశెట్టి శాంతి సర్పంచులుగా ఎన్నికయ్యారు. వీరంతా ప్రభుత్వం నిర్ణయించిన తేదీలో ఆయా గ్రామ సచివాలయంలో సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేస్తారని అధికారులు తెలిపారు.

## అహోబిలం ఘటనపై ఎమ్మెల్యే అఖిలప్రియ క్షమాపణ చెప్పాలి



ఆళ్లగడ్డ, నవంబర్ 27 (పల్లెవెలుగు): గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా అహోబిలంలో జరిగిన ఘటనపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ క్షమాపణ చెప్పాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల్లో రిగ్గింగ్, ప్రలోభాలు, దౌర్జన్యాలు జరిగాయని ఆయన ఆరోపించారు. మహిళలపై దాడి ఘటనను ఖండిస్తూ బాధితులకు క్షమాపణ చెప్పాలని కోరారు. ఎన్నికల ఫలితాలపై ఎమ్మెల్యే అఖిలప్రియ బహిరంగ చర్చకు రావాలని, తాము ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధమని సవాల్ చేశారు.

## మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజంద్రారెడ్డిని కలిసిన వైసీపీ సర్పంచ్ లుఎన్నికైన సర్పంచులు గ్రామాలభివృద్ధికి కృషి చెయ్యండి



ఆళ్లగడ్డ నవంబర్ 27 పల్లె వెలుగు ఆళ్లగడ్డ నియోజక వర్గంలోని గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన వివిధ గ్రామ సర్పంచులు శుక్రవారం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులకు మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అభినందనలు తెలిపి, మీ గ్రామ పంచాయతీలలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసాపురం వైసీపీ నాయకులు ప్రసాద్ రెడ్డి, కరణం అయ్య, వెంకట సుబ్బయ్య, నూతన సర్పంచ్ కరణం వెంకోబరావు, తిమ్మనపల్లె వైసీపీ నాయకులు జయపాల్, రాజు, ఓబుళయ్య, 11 వ వార్డు నంబర్ భాస్కర్, చిన్న ఓబులు, మనోహర్, శిలాస్, విజయ్, దానమయ్య, బాబు, కుమార్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిని కలిసిన నూతన సర్పంచులు



ఆళ్లగడ్డ నవంబర్ 27, పల్లె వెలుగు సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన టిడిపి బలపరిచిన అభ్యర్థులు శుక్రవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతులు, టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి లను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సర్పంచ్ గా ఎన్నికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతులు, టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ గ్రామలలో అభివృద్ధి పనులు చేయాలని, ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలందరికీ అందుబాటులో వుండాలని ఆమె తెలిపారు.

## అహోబిలంలో పోలీసుల తీరుపై అసెంబ్లీలో చర్చిస్తా!



ఆళ్లగడ్డ, నవంబర్ 27 (పల్లెవెలుగు): అహోబిలంలో ఎన్నికల పోలింగ్ రోజు పోలీసులు వ్యవహరించిన తీరుపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ శ్రేణులు దాడులకు పాల్పడ్డాయని, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపించారు. అహోబిలం, జి.జంబులదిన్నెలో తమ వాహనాలపై దాడులు జరిగాయని తెలిపారు. ఆళ్లగడ్డలో పోలీసుల వ్యవహారశైలిపై అసెంబ్లీలో చర్చిస్తామని, హోంమంత్రి అనిత, మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. నియోజకవర్గంలోని 104 సర్పంచ్ స్థానాల్లో 73 టీడీపీ కైవసం చేసుకుందని పేర్కొన్నారు.

### భారత వైమానిక దళంలో అగ్నివీర్ వాయు, ఎయిర్‌మెన్ ఉద్యోగ

# అవకాశాలపై డిసెంబర్ 8న అవగాహన కార్యక్రమం.

**అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. భారత వైమానిక దళంలో అగ్నివీర్ వాయు, ఎయిర్‌మెన్ కేడర్‌లో ఉన్న ఉద్యోగ అవకాశాలపై నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించేందుకు డిసెంబర్ 8వ తేదీన నంద్యాలలోని పి.ఎస్.సి. కె.వి.ఎస్.సి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత వైమానిక దళ అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత వైమానిక దళంలో అగ్నివీర్ వాయు, ఎయిర్‌మెన్ కేడర్‌లో అందుబాటులో ఉన్న వివిధ ఉద్యోగ అవకాశాలు, విద్యార్హతలు, వయోపరిమితి, నియామక నిబంధనలు, ఎంపిక విధానం, నియామక ప్రక్రియ



తదితర అంశాలపై యువతకు సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. దేశ రక్షణ రంగంలో సేవలందించాలనే ఆసక్తి, అర్హత కలిగిన నంద్యాల జిల్లా యువతకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు చక్కటి అవకాశమని తెలిపారు. యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు, ప్రతిభకు తగిన ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణులైన యువతతో పాటు, వైమానిక దళ నియామకాలకు అర్హత కలిగిన అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. వైమానిక దళంలో చేరేందుకు అవసరమైన అర్హతలు, ఎంపిక ప్రక్రియపై నేరుగా అధికారుల ద్వారా వివరాలు తెలుసుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భారత వైమానిక దళంలో అగ్నివీర్ వాయు, ఎయిర్‌మెన్ కేడర్‌లో ఉద్యోగాలు సాధించి దేశ సేవలో భాగస్వాములు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆకాంక్షించారు.

# రెండో, మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి.

**-పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఏమాత్రం నిర్లక్ష్యానికి తావివ్వకూడదు.**
**--ఎన్నికల విధుల్లో నిబంధనల ఉల్లంఘన, అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా ఉండాలి.**
**-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.జిల్లాలో రెండో, మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకతతో, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి తమకు కేటాయించిన బాధ్యతలను పూర్తి జవాబుదారీతనంతో నిర్వర్తించాలని, పోలింగ్ నుంచి కౌంటింగ్ వరకు ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు.
శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెండో, మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు, భద్రతా చర్యలు, పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, తదుపరి విడతల్లో ఎలాంటి పొరపాట్లు, అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**ఫేజ్-2 ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేయాలి**

రెండో విడతలో భాగంగా జిల్లాలోని 11 మండలాల పరిధిలో మొత్తం 195 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటిలో 72 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయని, మిగిలిన 123 గ్రామ పంచాయతీలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రాథమిక ఏర్పాట్లు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు.

**పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన నిఘా**



పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇంక్ తదితర అనధికార వస్తువులను అనుమతించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల విధులకు సంబంధం లేని వ్యక్తులు పోలింగ్ కేంద్రాల్లోకి ప్రవేశిస్తే వెంటనే బయటకు పంపించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్‌కు అంతరాయం కలిగించే ప్రయత్నాలు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాలతో పాటు సాధారణ ప్రాంతాల్లోనూ అవసరమైన మేరకు సీసీ కెమెరాలు, వీడియోగ్రఫీ, వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. బ్యాలెట్ బాక్సుల భద్రత, తరలింపు విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని, ఓటరు స్లిప్పులను అధీకృత సిబ్బంది ద్వారానే పంపిణీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

**పోలింగ్ శాతంపై నిరంతర పర్యవేక్షణ**

పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ఉదయం 7 నుంచి 9 గంటల వరకు, 9 నుంచి 11 గంటల వరకు, 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నమోదయ్యే పోలింగ్ శాతాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని, పోలింగ్ శాతం, ఇతర ఎన్నికల వివరాలను నిర్ణీత సమయంలో ఆన్‌లైన్ వ్యవస్థలో నమోదు చేయాలని సూచించారు.

**కౌంటింగ్‌లో పూర్తి పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి**

మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా నిర్వహించి, సాధ్యమైనంత వరకు సాయంత్రం 5 గంటల్లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కౌంటింగ్ సమయంలో ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, రీకౌంటింగ్ అభ్యర్థనలను నిబంధనల ప్రకారమే పరిశీలించాలని సూచించారు. ఫలితాల ప్రకటన సమయంలో ఎలాంటి ఒత్తిళ్లు, ప్రభావాలకు లోనుకాకుండా రిటర్నింగ్ అధికారులు స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. రిటర్నింగ్ అధికారులు (ఆర్ ఓ), ప్రిసైడింగ్ అధికారులు (పి ఓ) తమ విధులను స్వేచ్ఛగా నిర్వహించా లన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులకు నిబంధనల మేరకు ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎంపీడీవోలు తమ పరిధిలోని ఏర్పాట్లకు పూర్తి బాధ్యత వహించాలని, జిల్లా పంచాయతీ అధికారి, డీఎల్‌డీఓలు సమన్వయంతో అవసరమైన సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి అధికారి సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా రెండో, మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, ఎంపీడీవోలు, జిల్లా పంచాయతీ శాఖ అధికారులు, సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గడివేముల పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యత్మక గ్రామాలలో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ....

**ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని 490 పై బైండోవర్ కేసులు నమోదు....విస్తృత తనిఖీలు...**
**ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం....**
**ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి గారు**

నంద్యాల జిల్లాలో రాబోవు రెండవ విడత పంచాయితీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని శాంతి భద్రతలకు భంగం కలగకుండా ఉండేందుకు విస్తృత తనిఖీలు నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్-ఐపీఎస్ శ్రీమతి సుస్మిత ఐపీఎస్ గారి సూచనలతో నేడు పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి గారు మరియు గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి గారు, స్పెషల్ పార్టీ బృందాలు మరియు వారి సిబ్బంది సహకారంతో గడివేముల మండల పరిధిలోని మంచాలకట్ట, గని,ాఖ తండా, ఒండుంట్ల, బూజునూరు, పెసరవాయి మొదలగు గ్రామాలలో ఐపీఎస్ (కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్) నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాలలో పోలీసు బృందం విస్తృతంగా పర్యటిస్తూ రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వారు, అనుమానితులు, ట్రబుల్ మంగర్స్, లిక్కర్ సెల్లర్స్ మొదలగు వారి ఇళ్లను తనిఖీ చేయడంతో పాటు గ్రామాలలో శాంతిభద్రతల పరిస్థితులను సమీక్షించడం జరిగింది.ఈ తనిఖీల్లో రానున్న పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ,సుమారు 490 మంది పై



బైండ్ ఓవర్ కేసులు నమోదు చేయడంతో పాటు ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి భద్రత ఏర్పాట్లు చేపట్టడంతో పాటు పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడ చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.
అనంతరం గ్రామాలలోని ముఖ్యమైన ప్రాంతాలలో ప్రజలతో సమావేశం నిర్వహించి, ఎన్నికల సమయంలో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించడంతోపాటు ఎవరైనా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించి నేరాలకు పాల్పడిన వారికి చట్టపరంగా ఎదురయ్యే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే, ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా సహకరించాలని, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గడివేముల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణకు, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి గారు మరియు గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి గారు తెలియజేశారు.




# 'నాన్న కుట్టి' మూవీ రివ్యూ

తండ్రీకూతుళ్ల ఎమోషన్ ఆకట్టుకున్నా.. ఓవర్ సెంటిమెంట్ మైనస్ తమిళ నటుడు విజయ్ ఆంటోనీ ప్రధాన పాత్రలో నటించిన 'నాన్న కుట్టి' తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో తెరకెక్కింది. ప్రీతీ అస్రాని, బేబీ లితన్య తదితరులు నటించారు.

కథ: సూర్య తన చిన్నకూతురు దియాను తీసుకుని ఊటీకి వచ్చి పెంచుతుంటాడు. తల్లి రేవతి చనిపోయిందని కూతురికి చెబుతాడు. అయితే రేవతి ఊటీలో ప్రత్యక్షం కావడంతో అసలు కథ మొదలవుతుంది. దియా తల్లి రేవతేనా? ఆమె చనిపోయిందని సూర్య ఎందుకు చెప్పాడు? చివరకు తండ్రీకూతుళ్లకు ఎదురైన సమస్యల నుంచి ఎలా బయటపడ్డారన్నదే కథ.

విశ్లేషణ: ఆసక్తికరమైన కథ ఉన్నప్పటికీ మొదటి భాగం నెమ్మదిగా సాగుతుంది. తండ్రి--కూతురు సన్నివేశాలతో కథ చాలాసేపు ముందుకు సాగదు. అయితే రేవతి ఎంట్రీ, ఇంటర్వెల్ ట్విస్ట్ ఆసక్తి పెంచుతాయి. ద్వితీయార్ధం కొంత మెరుగ్గా ఉన్నా మెలోడ్రామా, సాగతీత సన్నివేశాలు ఇబ్బంది పెడతాయి. చివరి కోర్టు సన్నివేశాలు, క్లైమాక్స్ భావోద్వేగంగా ఆకట్టుకుంటాయి.

నటీనటులు: విజయ్ ఆంటోనీ తన పాత్రలో బాగానే నటించాడు. ప్రీతీ అస్రాని ఆకట్టుకుంది. బాలనటి లితన్య తన క్యూట్, ఎమోషనల్ నటనతో సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మిగిలిన నటీనటులు తమ పాత్రల పరిధిలో మెప్పించారు.

సాంకేతికంగా: రాజీవ్ రాజేంద్రన్ ఛాయాగ్రహణం బాగుంది. ఊటీ అందాలను చక్కగా చూపించారు. విజయ్ ఆంటోనీ సంగీతం సాధారణంగానే ఉంది. నేపథ్య సంగీతం ఫర్వాలేదు.

చివరగా: మంచి కథాంశం ఉన్నప్పటికీ దాని ప్రదర్శనలో కొన్ని లోపాలు కనిపిస్తాయి. ఓవర్ సెంటిమెంట్, బోరింగ్ ఫస్టాఫ్ మైనస్‌లు. క్లైమాక్స్ మాత్రం ప్రేక్షకులను కదిలిస్తుంది.

రేటింగ్: 2.5/5

# భోగి - మూవీ రివ్యూ!




శర్వానంద్ కి ఫ్యామిలీ ఆడియన్స్ లో మంచి క్రేజ్ ఉంది. మొదటి నుంచి ఆయన ఎంచుకుంటూ వచ్చిన కథలు .. పాత్రలు అందుకు కారణం అని చెప్పాలి. అడపాదడపా శర్వానంద్ మాస్ ఆడియన్స్ మనసులు గెలవడానికి తనవంతు ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. అలా ఆయన చేసిన మరో సినిమానే 'భోగి'. శర్వానంద్ జోడీగా అనుపమా పరమేశ్వరన్ నటించిన మరో సినిమా ఇది. సంపత్ నంది దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఈ రోజునే థియేటర్లకు వచ్చింది.

అది 'ఆదిలాబాద్' పరిధిలోని 'బొగ్గులగుట్ట' అనే ప్రాంతం. అక్కడ కొంతమంది గిరిజనులు నివసిస్తూ ఉంటారు. అక్కడే 'గంగ' (శర్వానంద్) ఐదుగురు చెల్లెళ్లతో కలిసి నివసిస్తూ ఉంటాడు. కొలిమి పనులు చేసే 'గంగ'కి చెల్లెళ్లు అంటే ప్రాణం .. అన్నయ్యే ఆ చెల్లెళ్లకు సర్వం. 'గంగ' ఇంటికి ఎదురుగానే 'సులోచన' (అనుపమా పరమేశ్వరన్) నివసిస్తూ ఉంటుంది. మోదుగు ఆకులను విస్తళ్లుగా కుట్టేసి అమ్ముతూ ఉంటుంది. గంగ - సులోచన ఇద్దరూ ప్రేమించుకుంటూ ఉంటారు.

**'బొగ్గుల గుట్ట'లోని వాళ్లంతా 'పటేల్' (శరత్ లోహితస్వ) కనుసన్నలలో బ్రతుకుతుంటారు. ఆయన చేతిక్రింద బలమైన అనుచర వర్గం పనిచేస్తూ ఉంటుంది. పటేల్ ఇలాకాలో అడుగుపెట్టడానికి మంత్రులు సైతం ఆలోచన చేస్తుంటారు. అంతగా ఆయన రాజకీయాలను సైతం ప్రభావితం చేస్తుంటాడు. అమావాస్య రోజులలో .. రాత్రివేళలో కన్నెపిల్లలు మాయమవుతూ ఉంటారు. అలాంటి అమ్మాయిలను గురించి ఆ మరుసటిరోజు ఊళ్లో వాళ్లెవరూ మాట్లాడుకోకపోవడం విచిత్రం.**

'బొగ్గుల గుట్ట' ఊరు నుంచి కన్నెపిల్లలు మాయమవుతున్న విషయం 'గంగ' దృష్టికి వస్తుంది. అందుకు కారణం 'నరబలి' అనే సంగతిని అతను గమనిస్తాడు. ఇకపై నరబలి జరగకుండా చూడాలని బలంగా నిర్ణయించుకుంటాడు. అసలు నరబలికి ఎవరు పాల్పడుతున్నారు? దేనిని ఆశించి నరబలి చేస్తున్నారు? ఈ దుర్మార్గం వెనుక గల ప్రధానమైన ఉద్దేశం ఏమిటి? దీని వెనుకున్న సూత్రధారులు ఎవరు? అది తెలుసుకున్న గంగ ఎలాంటి పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది? అనేది మిగతా కథ.ఒకప్పుడు దొరలు .. దొరవార్లు .. పట్వారీల కాలం నడిచింది. వారి పెత్తనం నడిచిన కాలంలో అమాయకులైన గిరిజన ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. అప్పట్లో బలంగా ఉన్న మూఢ విశ్వాసాలకు కూడా గిరిజనులే ఎక్కువగా బలైపోయారు. అలా 'గడీ' పాలనను నడిపిస్తున్న ఒక పటేల్ ను ఒక సాధారణ యువకుడు ప్రశ్నిస్తే ఏమౌతుంది? ఎదిరిస్తే ఏం జరుగుతుంది? అనే అంశం చుట్టూ ఈ కథను అల్లుకున్నారు. లవ్ .. ఫ్యామిలీ ఎమోషన్స్ ను టచ్ చేస్తూ, విలేజ్ నేపథ్యంలో ఈ కథను నడిపించారు.

***ఈ కథ మొదలైన తీరు చూసి ఇది దొరల కాలంలో ఒక యువకుడు చేసే పోరాటమేమోనని అనుకుంటారు. ఆ తరువాత స్వార్థ రాజకీయ నాయకుల కారణంగా ఒక గూడెం ప్రజలకు ఎలాంటి అన్యాయం జరిగింది అనేది ప్రధానమైన కథ కావొచ్చునని అనుకుంటారు. అంతలో క్షుద్ర విద్యలు - నరబలి అనే అంశం తెరపైకి వస్తుంది. ఇలా ఇది కాదు .. అది అన్నట్టుగా అంచెలంచెలుగా కథ మలుపులు తీసుకుంటూ, ప్రేక్షకుడు ఏ అంశానికి కట్టుబడి ఉండాలనేది తెలియని ఒక అయోమయానికి గురి చేస్తుంది.***

100 మందికి పైగా కన్నెపిల్లలను బలిచ్చిన విషయం చివరి వరకూ హీరోకి తెలియకపోవడం .. హీరో ఐదుగురు చెల్లెళ్లను ఒకేసారి ఇంటి నుంచి తీసుకుని వెళుతున్న సంగతి ఎవరికీ తెలియకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. ఆభరణాలు కరిగించి ఆయుధాన్ని తయారు చేయడం .. శవాలను ఎడ్ల బండ్లపై వేసి పంపించడం .. నెత్తుటి ధారలు ఇంటర్వెల్ అనే అక్షరాలుగా మారడం వంటి సన్నివేశాలు కాస్త అతిగా అనిపిస్తాయి. మాటిమాటికి మలుపు తిరిగే ఈ కథలో ఫైనల్ ట్విస్ట్ కూడా ప్రేక్షకులు ఉలిక్కిపడేలా చేస్తుంది. కాస్త అనుభవం ఉన్నవారిని పాత సినిమాల కాలంలోకి తీసుకుని వెళుతుంది. 1960ల నేపథ్యంలో నడిచే కథ కావడం వలన విలన్ అనుచరులు సైకిల్ ఉపయోగించడం వరకూ ఓకే. కాకపోతే కిడ్నాప్ చేసిన కన్నెపిల్లలను మూటగట్టి సైకిల్ పై తీసుకుని వెళ్లడం .. అదీ అమావాస్య రాత్రుళ్లు .. ఇది కాస్త విడ్డూరంగానే అనిపిస్తుంది.

సాధారణంగా ప్రీ క్లైమాక్స్ నుంచి కొట్లాటలు ఊపందుకుని, క్లైమాక్స్ ఉద్ధృతస్థాయికి చేరుకుంటాయి. కానీ ఈ సినిమా సెకండాఫ్ నుంచే రివేంజ్ మొదలవుతుంది. వరసబెట్టి తలలు తెగిపడుతూ ఉంటాయి. రక్తంతో స్నానాలు చేస్తుంటారు. కానీ ఆడియన్స్ కి ఏమీ అనిపించదు. అందుకు కారణం .. ఎమోషన్స్ లేకపోవడం .. ఉన్నది కనెక్ట్ కాకపోవడం అనే చెప్పాలి.

**శర్వానంద్ లుక్ పరంగా కాస్త డిఫరెంట్ గా అయితే కనిపించాడు. కాకపోతే కథలో విషయం లేకపోవడం వలన, ఆయన ఏమీ చేయలేకపోయాడు. హీరోయిన్ అనుపమా పరమేశ్వరన్ అయినప్పటికీ, పాపం ఆమె పాత్రకి అంతగా ప్రాధాన్యత కనిపించదు. ఇక డింపుల్ హయతి 'వేశ్య' పాత్ర వలన ప్రయోజనం ఏమిటనేది మనకి తెలియదు. ఇక 'ఆడుకాలం నరేన్' ను సరిగ్గా ఉపయోగించుకోలేదు. ఆయన కనిపించిన సీన్ కూడా చాలా కృతకంగా అనిపిస్తుంది.**

కిశోర్ కుమార్ ఫొటోగ్రఫీ బాగుంది. అడవి నేపథ్యంలోని విజువల్స్ ఆకట్టుకుంటాయి. థీమ్స్ నేపథ్య సంగీతం ఫరవాలేదు. తమ్మిరాజు ఎడిటింగ్ విషయానికి వస్తే, కొన్ని యాక్షన్ సీన్స్ ను ఇంకాస్త ట్రిమ్ చేసుకోవచ్చునని అనిపిస్తుంది. సాధారణంగా ఇంటర్వెల్ బ్యాంగ్ అనేది సెకండాఫ్ పై కుతూహలాన్ని పెంచుతుంది. కానీ ఈ సినిమా ఇంటర్వెల్ బ్యాంగ్ నిరాశపరుస్తుంది .. బలహీనమైన స్క్రీన్ ప్లే నిట్టూర్పు విడిచేలా చేస్తుంది.



## గ్లామరస్ పింక్ ఎత్నిక్ లుక్‌లో మెరిసిన మీనాక్షి చౌదరి

మీనాక్షి చౌదరి అందరినీ ఆకట్టుకునే హాట్-పింక్ దుస్తులలో ఒక తాజా ఇన్‌స్టాగ్రామ్ ఫోటోను పోస్ట్ చేసింది. ఈ వన్-షోల్డర్ బ్లౌజ్‌పై, సైభాగం అంతటా సున్నితమైన వెండి పూసల పని విస్తరించి ఉంది. దీనికి జతగా వదులుగా జారే డ్రేప్ మరియు నడుము వద్ద సూక్ష్మమైన కటౌట్ ఉన్నాయి. ఆమె ఈ లుక్‌ను ఒక బోల్డ్ క్రిస్టల్ నెక్లెస్, దానికి సరిపోయే డ్రాప్ ఇయర్‌రింగ్స్ మరియు తన ముఖానికి ఇరువైపులా పడిన మృదువైన జుట్టుతో పూర్తి చేసింది. ఈ మొత్తం లుక్ ఎంతో హుందాగా మరియు పండుగ వాతావరణాన్ని తలపించేలా ఉంది.

## 'విరూపాక్ష ఫేమ్ కార్తీక్ వర్మ దండు దర్శకత్వం




*నాగ చైతన్య 'వృషకర్మ' థియేట్రికల్ ట్రైలర్ విడుదల*

*5 వేల ఏళ్ల నాటి పురాతన శక్తి చుట్టూ అల్లిన మైథలాజికల్ థ్రిల్లర్*

*ఇప్పటివరకూ చూడని రఫ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో నాగ చైతన్య*

*డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల*

*అక్కినేని నాగ చైతన్య కథానాయకుడిగా, 'విరూపాక్ష'తో సంచలన విజయం సాధించిన దర్శకుడు కార్తీక్ వర్మ దండు రూపొందిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వృషకర్మ'. మైథలాజికల్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను చిత్ర బృందం తాజాగా విడుదల చేసింది. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై, విడుదలైన ట్రైలర్*

## స్టార్‌డమ్ పక్కనపెట్టిన జగపతిబాబు.. వర్కర్లతో కలిసి భోజనం



**వర్కర్లతో కలిసి భోజనం చేసిన జగపతిబాబు**

**పనివారి కోసం ప్రత్యేకంగా ఆహారం తెప్పించిన వైనం**

**వర్కర్లు ఇంటి నుంచి తెచ్చుకున్న భోజనాన్ని తిన్న నటుడు**

సినిమాల్లో క్రూరమైన విలన్‌గా భయపెట్టే నటుడు జగపతిబాబు నిజ జీవితంలో మాత్రం ఎంతో ఆత్మీయంగా మెలుగుతాడు. వెండితెరపై ఎంతటి గంభీరమైన పాత్రలు పోషించినా బయట చాలా సరదాగా ఉంటాడు. చిత్ర పరిశ్రమలో అగ్ర నటుడిగా ఎంతో గుర్తింపు ఉన్నప్పటికీ ఎలాంటి స్టార్ డమ్ ప్రదర్శించడు. ప్రతి ఒక్కరితో సమానంగా కలిసిపోతూ తన ప్రత్యేకతను చాటుకుంటారు.

తాజాగా ఆయన పంచుకున్న ఒక దృశ్యం సోషల్ మీడియాలో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. తన వద్ద పనిచేసే వర్కర్లతో కలిసి ఆయన స్వయంగా భోజనం చేశాడు. పనివారి కోసం బయటి నుంచి ప్రత్యేకంగా రుచికరమైన ఆహారాన్ని తెప్పించాడు. అదే సమయంలో వారు తమ ఇళ్ల నుంచి తెచ్చుకున్న సాధారణ భోజనాన్ని తానే స్వయంగా ఎంతో ఇష్టంగా తిన్నాడు.

పనివారితో కలిసి సరదాగా మాట్లాడుతూ గడిపిన ఈ క్షణాలను ఆయన 'ఎక్స్' వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. హోదా, అంతస్తుల తేడాలు చూపించకుండా మనుషులకు విలువనిచ్చే ఆయన తీరును చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. సామాన్యులతో ఇంత సులువుగా కలిసిపోయే వ్యక్తిత్వం నిజంగా అరుదని ప్రశంసిస్తున్నారు. నటుడిగా ఎంత ఎదిగినా ఒదిగి ఉండే ఆయన నిరాడంబరతకు ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం ఈ వీడియో ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొడుతూ విస్తృతంగా ట్రెండ్ అవుతోంది.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com